RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ 18 అక్టోంబర్ 2026 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:121



ప్రజాబలం

18 అక్టోబర్ 2026 ఆదివారం

# మోదీ ట్రాప్‌లో కాంగ్రెస్ !

యుద్ధరంగానికి వెళ్లేటప్పుడు శత్రువు ఎవరో, అతడి వ్యూహం ఏంటో తెలియనంత వరకు ఏ సైన్యమూ విజయ తీరాలకు చేరలేదు.”ఇది రాజకీయాలకూ వంద శాతం వర్తిస్తుంది. భారత రాజకీయ చరిత్రలో శతాబ్దానికి పైగా మూలాలున్న గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్, ప్రస్తుతం తన రాజకీయ దిశనూ, దశనూ పూర్తిగా కోల్పోయిన పరిస్థితి కనిపిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు పన్నుతున్న రాజకీయ వ్యూహాలను అర్థం చేసుకోవడంలో కాంగ్రెస్ నాయకత్వం దారుణంగా విఫలమవుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నరేంద్ర మోదీ నిర్దేశించిన రాజకీయ బాటలోనే నడుస్తూ, ఆయన చేతిలో ఓ పకడ్బందీ కీలుబొమ్మలా మారిపోయింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, ఈవీఎంల పనితీరుపై రచ్చ చేస్తూ, భారత ఎన్నికల సంఘంపై , సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై బహిరంగ సమరం ప్రకటించింది. ఎన్నికల సంఘాన్ని కేవలం బిజెపి మరొక అనుబంధ విభాగంగా ముద్రవేస్తూ ప్రజల్లోకి వెళ్లేందుకు తాపత్రయపడుతోంది. ఇక్కడే కాంగ్రెస్ తన ప్రాథమిక లాజిక్‌ను మిస్సయ్యింది. ప్రజాస్వామ్యంలో రాజకీయంగా ఢీకొట్టాల్సింది బిజెపి అనే ప్రత్యర్థి పార్టీని మాత్రమే. కానీ ప్రజాస్వామ్య మూలస్తంభమైన ఎన్నికల సంఘాన్ని బిజెపి రూపంగా చిత్రీకరిస్తూ పోరాడటం ఎంతవరకు సమంజసం?. భారతీయ ఎన్నికల వ్యవస్థ అంత సులువుగా ఫలితాలను మార్చేసే లేదా ప్రభావితం చేసే బలహీనమైన వ్యవస్థ కాదనే సత్యం సగటు పౌరుడికి తెలుసు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది పోలింగ్ సిబ్బంది, బూత్ లెవెల్ ఆఫీసర్లు , వివిధ పార్టీల ఏజెంట్లు కలసి క్షేత్రస్థాయిలో ప్రక్రియను నిర్వహిస్తారు. లక్షల సంఖ్యలో ఉండే క్షేత్రస్థాయి సిబ్బంది ఏదో ఒక రాజకీయ పార్టీకి కొమ్ముకాస్తూ, ఓట్లు తీసేయడమో లేదా వేయడమో ఓ ఆదేశంతో చేయడం అసాధ్యం. అంత పెద్ద ఎత్తున అక్రమాలు చేయడం క్షేత్రస్థాయిలో సాధ్యం కాదన్న క్లారిటీ సామాన్య పౌరులకు ఉంది. కానీ, ఈ చిన్న విషయాన్ని పక్కనబెట్టి, ఎన్నికల సంఘాన్ని బూచిగా చూపిస్తూ రాజకీయం చేయడమే బిజెపి పరిచిన అసలైన ట్రాప్ . ఈ ట్రాప్‌లో పడిన కాంగ్రెస్, ప్రజా సమస్యలను వదిలేసి, ఈసీ రాజీనామాల చుట్టూ తిరుగుతూ రోజురోజుకు ప్రజలకు మరింత దూరమవుతోంది. ఈ వాఎఖీ ప్రక్రియ , ఈసీ వ్యతిరేక ఉద్యమాల వల్ల సామాన్య ప్రజల జీవనంలో ఎలాంటి అలజడీ లేదు. విపక్షాలు చెప్తున్న ఆరోపణలతో సగటు పౌరులు ఏమాత్రం ప్రభావితం కాలేదు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ చేపడుతున్న ఈ ఉద్యమాలకు ఎలాంటి ప్రజాదరణ లభించడం లేదు. స్థానిక నేతలు, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు ఢిల్లీ వీధుల్లోకి వచ్చి లేదా రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నా, ప్రజలు వాటిని పట్టించుకోవడం లేదు. ఇక్కడొక చేదు రాజకీయ సంకేతాన్ని కాంగ్రెస్ గమనించాల్సి ఉంది. చాలా వరకు ఉత్తరాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి అట్టడుగు స్థాయిలో ఉనికే కరువైంది. కాంగ్రెస్ పార్టీకి కొంతమేర బలం ఉన్న దక్షిణాది రాష్ట్రాల్లో, వారు చేస్తున్న ఈ ఉద్యమానికి ఉనికి లేకుండా పోయింది. పార్టీ ఉనికి ఉన్న చోట ఉద్యమానికి స్పందన లేకపోవడం, ఉద్యమం నడిపించాలని చూస్తున్న చోట పార్టీకే పునాదులు లేకపోవడం దేనికి సంకేతం? కాంగ్రెస్ పూర్తిగా ప్రజా పునాదిని కోల్పోయిందనడానికి ఇది ప్రత్యక్ష నిదర్శనం కాదా?

బిజెపి విసురుతున్న తీవ్ర హిందూత్వ భావజాలాన్ని తట్టుకోవడానికి, దానికి కౌంటర్ ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ సాఫ్ట్ హిందూత్వ మార్గాన్ని ఎంచుకుంది. అగ్రనేతలు రాముడు, శివుడు అంటూ కొత్త రాజకీయం ప్రారంభించారు. శివుడు మా దేవుడు అంటూ ప్రకటనలు చేస్తున్నారు. గుళ్ల చుట్టూ తిరగడం, కొత్త దీర్ఘాలు తీయడం ప్రారంభించారు. బిజెపి నిర్మించిన అదే పిచ్‌పై బ్యాటింగ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ వ్యూహం వల్ల కాంగ్రెస్‌కు ఒరిగింది ఏమీ లేదు సరే కదా, ఉన్నది ఊడింది. సాంప్రదాయ ముస్లిం ఓటర్లలో అసంతృప్తికి ఇది కూడా ఓ కారణం. కాంగ్రెస్ అవకాశవాద హిందూత్వ ధోరణిని చూసి ముస్లింలు ఆ పార్టీకి దూరమై, సొంత ప్రాంతీయ శక్తులను ఆశ్రయిస్తున్నారు. సాఫ్ట్ హిందూత్వ నాటకాలను అసలైన హిందూ ఓటర్లు ఎంతమాత్రం నమ్మడం లేదు.ఒరిజినల్ హిందూత్వ బ్రాండ్ అందుబాటులో ఉన్నప్పుడు, నకిలీ సాఫ్ట్ వెర్షన్‌ను వారెందుకు ఆదరిస్తారు?. ఫలితంగా, బిజెపి పరిచిన మార్గంలోనే పయనిస్తూ కాంగ్రెస్ పార్టీ తన పరిధిని నిరంతరం కుంచించుకుపోయేలా చేసుకుంటోంది.కాంగ్రెస్ పార్టీ పెద్దలు గుండెల మీద చేయి వేసుకుని, తమ సామాజిక ఓటు బ్యాంక్ పునాదులు ఎలా కదిలిపోయాయో ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఏ సామాజిక వర్గం ఈ రోజు కాంగ్రెస్‌తో ఉంది?. ఓసీలు ఎప్పుడో కాంగ్రెస్ కు దూరమయ్యారు. బిజెపి లేదా స్థానిక ప్రాంతీయ పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారు. కాంగ్రెస్‌ను పూర్తిగా పక్కనబెట్టారు. బిజెపి సాధించిన అతిపెద్ద రాజకీయ విజయం ఓబీసీలను తమ వైపు తిప్పుకోవడం. మిగిలిన ఓబీసీ ఓటు బ్యాంక్ ప్రాంతీయ పార్టీల చేతుల్లో ఉంది. ప్రాంతీయ పార్టీలు, కొత్తగా ఆవిర్భవించిన సొంత వర్గ నేతల ముస్లింలు వైపు వెళ్తున్నారు. దళిత, క్రైస్తవ వర్గాల్లోని ఒక భాగం మాత్రమే ప్రస్తుతం కాంగ్రెస్‌కు మిగిలి ఉన్న బలహీనమైన ఆసరా. అంతేకాదు, కులమతాలకు అతీతంగా ఉండే సమాజంలోని మధ్యతరగతి పౌరులు, విద్యార్థులు, ఉద్యోగులు బిజెపి విధానాలను తీవ్రంగా వ్యతిరేకించే వారైనా సరే? కాంగ్రెస్‌కు ఓటేయడానికి వెనుకంజ వేస్తున్నారు. బిజెపిని వ్యతిరేకించడం సరే, కానీ ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్‌కు ఓటేసి మళ్లీ మనల్ని మనం ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చుకోవాలా? బలహీనమైన, దిశాలేని నాయకత్వానికి రాజ్యాధికారం ఇవ్వాలా? అని సగటు మధ్యతరగతి పౌరుడు ఆలోచిస్తున్నాడు. ఈ భయాన్ని, అనుమానాన్ని పోగొట్టడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైంది.కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా ఢిల్లీలోని ఏసీ గదులు, జంతర్ మంతర్ ధర్నాలు, లాజిక్ లేని ఈసీ వ్యతిరేక పోరాటాల నుంచి బయటకు రావలసి ఉంది. శత్రువు విసిరిన ఎరను మింగి, మోదీ పన్నిన వ్యూహాల్లోనే తిరుగుతూ మా ఓట్లు పోయాయి, వ్యవస్థలు పోయాయి అని రోదించడం వల్ల ఏ రాజకీయ పార్టీకి భవిష్యత్తు ఉండదు.ప్రజాస్వామ్యంలో ప్రజల నిజమైన సమస్యలు ధరల పెరుగుదల, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, గ్రామీణ ప్రాంతాల సంక్షోభం వంటి అంశాలపై నిర్మాణాత్మకంగా పోరాడకుండా, కేవలం వ్యవస్థల వైఫల్యాన్ని వేలెత్తి చూపిస్తూ కాలక్షేపం చేస్తే కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కని రోజులు ముందే ఉన్నాయి. యూపీఏ ప్రభుత్వం రెండో సారి ప్రభుత్వంలో అంత వ్యతిరేకత ఎలా పెరిగిందో.. దాన్ని బీజేపీ ఎలా క్యాష్ చేసుకుందో ఒక్క సారి స్టడీ చేస్తే కాంగ్రెస్ పార్టీకి తాము చేస్తున్న తప్పులేమిటో.. నడవాల్సిన బాట ఏమిటో అర్థమవుతుంది. కానీ కాంగ్రెస్‌కు అలాంటి ఆలోచనలు లేవు.పాత పునాదులు కదిలిపోయాయి.. ఉన్న ఓటు బ్యాంకులు కరిగిపోయాయి.. ప్రత్యామ్నాయ ఓటర్లు ముఖం చాటేస్తున్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకత్వం కళ్లు తెరచి, తమ వ్యూహాత్మక అంధత్వాన్ని వీడి, ప్రజాక్షేత్రంలో అసలైన రాజకీయం చేయకపోతే? సుదీర్ఘ చరిత్ర ఉన్న ఈ మహావృక్షం, మోదీ వేసిన రాజకీయంలో శాశ్వతంగా ఓటమి పాలైన ఓ సాధారణ ఆటగాడిగానే మిగిలిపోవడం ఖాయం!

# ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి







**రంగారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.

శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లు, ఎన్నికల విభాగం అధికారులతో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై సమీక్ష సమావేశంనిర్వహించారు

ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ ఎ.ఈ.ఆర్.ఓ.లు తమ పరిధి లోని బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్ల తో సమన్వయం చేసుకుంటూ ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసే విధంగా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా కొనసాగేందుకు సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ ప్రామాణికంగా 18 సంవత్సరాలు నిండిన, అర్హత గల ప్రతి ఒక్క ఓటరు వివరాలు జాబితాలో తప్పనిసరిగా ఉండాలని, అనర్హుల వివరాలు ఖచ్చితంగా ఉండకూడదని తెలిపారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఇంచార్జి జిల్లా కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిర్వహించడం జరుగుతుందని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 పరిష్కారం, నోటీసుల జారీ ప్రక్రియను నిబంధనల ప్రకారం సక్రమంగా నిర్వహించడం, ఓటర్ల నుండి సేకరించిన ధ్రువ పత్రాలను నిబంధనల మేరకు పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి, కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సామూహిక నిరాహార దీక్ష

## భారీగా హాజరైన టీఎస్ యుటిఎఫ్ నాయకులు

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 17:**స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టిఎఫ్ఐ) పిలుపుమేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ లో తలపెట్టిన ఉపాధ్యాయుల సామూహిక నిరాహార దీక్షకు మండలం నుండి టీఎస్ యుటిఎఫ్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, ఆర్టిఈ చట్టానికి ముందు నియమితులైన ఇన్ సర్వీస్ టీచర్లకు తప్పనిసరి టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, ఎన్.పి.ఎస్, యూపీఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ పథకం (ఓపిఎస్)ను పునరుద్ధరించాలని, ప్రభుత్వ విద్యను దెబ్బతీసే ఎన్ఈపి 2020 లోని హానికరమైన అంశాలు అన్నింటిని ఉపసంహరించుకోవాలని, పాఠశాలల విలీనం, మూసివేతను ఆపాలని, అన్ని ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు నష్టం కలిగించే జీవో నంబర్ 25 తేదీ.12.8.2021 సవరించాలని, టీచర్లను కేవలం బోధన విధులకే పరిమితం చేయాలని, బోధనేతర పనుల నుండి విముక్తి కలిగించాలని, కేజీబీవీ యుఆర్ఎస్, ఎస్ఎస్ ఉద్యోగులు మరియు టీడబ్ల్యు సిఆర్టిల కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీస్ ను క్రమబద్ధీకరించి,సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,రాష్ట్ర శాసనమండలి టీచర్ నియోజకవర్గంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని, 8వ కేంద్ర వేతన సంఘం సిఫార్సులను తెప్పించి వెంటనే అమలు చేయాలని, తెలంగాణ రెండవ పిఆర్సి నివేదికలు తెప్పించుకొని అమలు చేయాలని, పెండింగ్ డిఏలు పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను సక్రమంగా అమలు చేయాలని, అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులకు వర్తింపజేయాలని, మోడల్ స్కూల్స్ గురుకులాలకు 010 పద్దును అమలు చేయాలని, ఆదాయపు పన్ను స్లాబ్ లను సవరించి ఉద్యోగులపై పన్నుల భారాన్ని తగ్గించాలని, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతుల



షెడ్యూల్ ను వెంటనే ప్రకటించారని, పండిట్స్ పీఈటి పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని కోరుతూ శనివారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగిన ఉపాధ్యాయుల సామూహిక నిరాహార దీక్షలకు ఏన్కూరు మండలం నుండి టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు నాయకత్వంలో మండలం నుండి టీఎస్ యుటిఎఫ్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. మండల అధ్యక్షులు బి. రామ్ చంద్ ప్రధాన కార్యదర్శి మూడ్. పుల్లయ్య టీఎస్ యుటిఎఫ్ నాయకులు బి. రాందాస్, కే.విజయ్ కుమార్, బి.కేశ్యా, సర్వర్, ఎల్లయ్య, శ్యాం కుమార్, శ్రీదేవి, శంకరరావు, సింగ్య, రమేష్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మళ్లీ ప్రశ్నించకుండా కుట్ర జరుగుతోంది.. రాహుల్



ప్రజాస్వామ్యం కోసం గొంతెత్తిన విద్యార్థినులపై ఢిల్లీ పోలీసుల దౌర్జన్యం సిగ్గుచేటని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. అంతకుముందు విద్యార్థులతో ఆయన మాట్లాడారు. దానికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో రాహుల్ పోస్ట్ చేశారు. తమపై పోలీసులు లైంగిక దాడికి పాల్పడ్డారని, దుస్తులు లాగడం, ప్రైవేట్ భాగాలను తాకడం వంటివి చేశారని బాధిత విద్యార్థినులు తనకు చెప్పారని రాహుల్ తెలిపారు. వారితో పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ‘ప్రజాస్వామ్యం కోసం గొంతెత్తిన విద్యార్థినులు, మహిళలపై ఢిల్లీ పోలీసుల దాడులు సిగ్గుచేటు. ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు కుట్ర జరుగుతోంది. విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసి మరోసారి ప్రశ్నించకుండా చేయడమే లక్ష్యంగా పోలీసులు దాడులు చేస్న?న్నట్లు ఉంది. అధికారం కోల్పోయిన రోజు తమ ఇష్టారాజ్యానికి తెరపడుతుందని ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు తెలుసు. మోదీ, షా భయం పోలీసుల చర్యల్లో హింసగా ప్రతిబింబిస్తోంది. దేశ యువత, మహిళలపై పోలీసుల హింస ప్రజాస్వామ్యానికి ముప్పు’ అని రాహుల్ పేర్కొన్నారు.

## ఎన్పీయే కార్యక్రమానికి హజరయిన డీజీపీ అనంద్

హైదరాబాద్‌శనివారం నేషనల్ పోలీస్ అకాడమిలో జరిగిన 78వ బ్యాచ్ ఐపీఎస్ అధికారుల పాసింగ్ అవుట్ పరేడ్కు రాష్ట్ర డీజీపీ సివి అనంద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని, పరేడ్ను సమీక్షించి, శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు.

డీజీపీ మాట్లాడుతూ నేషనల్ పోలీస్ అకాడమీ హైదరాబాద్లోనే ఉండటంతో, తెలంగాణ పోలీసులకు, అకాడమీకి దశాబ్దాలుగా పరస్పర సమన్వయంతో కూడిన సత్సంబంధాలు కొనసాగుతున్నాయి. దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ పరేడ్, శిక్షణ పూర్తి చేసుకున్న ఐపీఎస్ ప్రొబేషనరీ అధికారులకు ఎంతో ప్రత్యేకమైన రోజు. శిక్షణ ముగించుకుని విస్తృతమైన ప్రపంచంలోకి అడుగుపెడుతున్న వారికి ఇది ఒక ముఖ్యమైన మైలురాయని అన్నారు.

బ్రేక్ ఫాస్ట్ అనంతరం ప్రొబేషనర్స్, ప్రస్తుతం సర్వీస్ లో ఉన్న అధికారులు, పదవీ విరమణ చేసిన అధికారులను కలిసారు.

## ఆత్మకూరు మున్సిపల్ ఎన్నికలు

ఆత్మకూరు మున్సిపాలిటీలో రెండో సాధారణ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ రెండో రోజు కొనసాగింది. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు చైర్మన్ పదవికి మూడు నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 75 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ వివరాలను మున్సిపల్ కమిషనర్ ఎస్. బేబీ వెల్లడించారు.చైర్మన్ పదవికి మూడు నామినేషన్లుమున్సిపల్ చైర్మన్ పదవికి తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తరఫున డా. గోవింద రాజులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్సీపీ) తరఫున కె. శారదాబాయి, గుజ్జుల రవిబాబు నామినేషన్లు దాఖలు చేశారు.వార్డు సభ్యుల స్థానాలకు 75 నామినేషన్లువార్డు సభ్యుల స్థానాలకు వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల నుంచి మొత్తం 75 నామినేషన్లు దాఖలయ్యాయి. పార్టీ వారీగా నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి.వైఎస్సార్సీపీ: 51టీడీపీ: 16బీజేపీ: 1ఎస్డీపీఐ: 1స్వతంత్ర అభ్యర్థులు: 6రెండో రోజు నామినేషన్ల ప్రక్రియలో భాగంగా చైర్మన్, వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థులు తమ నామినేషన్లను సమర్పించారు.

RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 18 అక్టోబర్ 2026 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:121

## దాండియా సంబరాల్లో అపశృతి

**విద్యార్థిని దుర్మరణం.. ఐదుగురి పరిస్థితి విషమం**
**ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ**
**దాండియా వేడుకల్లో భారీ ప్రమాదం**
**లైటింగ్ స్టాండ్ విద్యార్థులపై కూలడంతో వనపర్తికి చెందిన సోనీ అనే విద్యార్థిని మృతి**
**సుమారు 25 మంది విద్యార్థులకు గాయాలు.. ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం**
**ఈదురుగాలుల కారణంగానే లైటింగ్ క్రేన్ అదుపుతప్పి కూలినట్లు ప్రాథమిక అంచనా**
**ప్రమాదంపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశాలు**

హైదరాబాద్‌లోని నాదర్‌గుల్ ప్రాంతంలో ఉన్న ఎంవీఎస్ఆర్ (MVSR) ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం రాత్రి ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కాలేజీలో నిర్వహిస్తున్న 'సంగమం-2026' టెక్నికల్ మరియు కల్చరల్ ఫెస్ట్‌లో భాగంగా ఏర్పాటు చేసిన దాండియా వేడుకల్లో విషాదం నిండింది. వేడుకల కోసం ఏర్పాటు చేసిన భారీ ఇనుప విద్యుత్ దీపాల స్టాండ్ (Lighting Truss) ఒక్కసారిగా విద్యార్థులపై కుప్పకూలింది.



ఈ ప్రమాదంలో వనపర్తి జిల్లాకు చెందిన బీటెక్ విద్యార్థిని సోనీ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఆమెతో పాటు మరో 25 మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో మృతురాలి సోదరితో సహా ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే అప్రమత్తమైన సిబ్బంది బాధితులను ఎల్‌బీ నగర్‌లోని కామినేని ఆసుపత్రికి, అలాగే అదిభట్లలోని ఇతర ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

భారీ ఈదురుగాలుల కారణంగానే లైటింగ్ క్రేన్ అదుపుతప్పి కూలిపోయినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. స్టాండ్ కూలిన సమయంలో మంటలు కూడా చెలరేగడంతో విద్యార్థులు ప్రాణభయంతో పరుగులు తీశారు. ఈ ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన విద్యార్థిని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, నిర్లక్ష్యానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

## మూడు దశల్లో సమగ్ర భూసర్వే

**285 గ్రామాల్లో సర్వే పూర్తి..**
**అభ్యంతరాల స్వీకరణకు నోటీసులు జారీ**
**వచ్చేనెల చివరినాటికి మొదటి దశ పూర్తికి సన్నాహాలు**
**మరో 400 రోవర్ల కొనుగోలుకు టెండర్లు ఖరారు**
**పాలేరు నియోజకవర్గంలో త్వరలో భూదార్ పట్టాల పంపిణీ**
**రెవెన్యూ అధికారుల సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్: రాష్ట్రంలో భూ సమస్యలు, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపుతూ ప్రతి భూకమతానికి కచ్చితమైన హద్దులు నిర్ణయించి, భూ యాజమాన్య హక్కులపై స్పష్టత కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన సమగ్ర భూ రీసర్వేను మూడు దశల్లో పూర్తి చేస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇప్పటికే 285 రెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తి చేసి భూ యజమానుల నుంచి అభ్యంతరాల స్వీకరణకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు ఇప్పటికే ఉన్న 411 రోవర్లకు అదనంగా మరో 400 రోవర్ల కొనుగోలుకు టెండర్లు ఖరారయ్యాయని పేర్కొన్నారు. భూ సర్వేలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి సంతృప్తే ప్రాధాన్యంగా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టం చేశారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా భూ సమస్యలు లేని తెలంగాణ నిర్మాణం కోసం ప్రభుత్వం సమగ్ర రీసర్వేకు శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ అధికారులతో భూ సర్వే పురోగతిపై నిర్వహించిన సుదీర్ఘ సమీక్షలో ఆయన మాట్లాడారు.

రాష్ట్రంలో మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలకు గానూ తొలి దశలో హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాలో జిల్లాకు 70 గ్రామాల చొప్పున ఎంపిక చేసి, నక్షాలు అందుబాటులో లేని గ్రామాలను కూడా కలుపుకొని మొత్తం 2,720 గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 285 గ్రామాల్లో సర్వే పూర్తయిందని వెల్లడించారు.

భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని, అది అతని జీవనాధారమని మంత్రి పేర్కొన్నారు. ప్రతి అంగుళం భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్, ప్రతి రైతుకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ యాజమాన్య హక్కులపై స్పష్టత తీసుకురావడంతో పాటు తరతరాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు పరిష్కారం చూపడంలో సమగ్ర రీసర్వే కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

మిగతా 4 లో

## తెలంగాణలో తీవ్ర కరవు, 315 మండలాల్లో కరవు ఛాయలు: తుమ్మల నాగేశ్వరరావు

**రాష్ట్రంలో 315 మండలాల్లో కరవు పరిస్థితులు నెలకొన్నట్లు గుర్తింపు**
**కేంద్రం తక్షణమే సాయం చేయాలని కోరిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**రాష్ట్రవ్యాప్తంగా 23 శాతం వర్షపాత లోటు, 13 లక్షల ఎకరాల్లో తగ్గిన సాగు**
**పంట నష్టపోయిన రైతులకు రూ.1,986 కోట్ల సహాయ ప్యాకేజీ ప్రతిపాదన**
**ప్రమాదకరంగా పడిపోయిన జలాశయాల నీటిమట్టాలు**



తెలంగాణలో కరవు పరిస్థితులు తీవ్ర రూపం దాల్చాయి. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం గణనీయంగా తగ్గడంతో 315 మండలాల్లో కరవు ఛాయలు అలుముకున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ధారించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రాన్ని తక్షణమే ఆదుకోవాలని, సూక్ష్మ సేద్యం (మైక్రో ఇరిగేషన్), ప్రత్యామ్నాయ పంట విత్తనాల పంపిణీకి అవసరమైన ఆర్థిక సాయం అందించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

మిగతా 4 లో



ఇటీవల ఢిల్లీలో ఏఐసీసీ ప్రొఫెషనల్ కాంగ్రెస్ (AIPC) చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన మధు యాష్కీ కి శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

## తెలంగాణలో మూడు వేల మంది రైతుల మృతి: హరీశ్ రావు



సిద్దిపేట, అక్టోబర్15: కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతు బీమా ద్వారా లక్షా 28 వేల కుటుంబాలకు సాయం అందిందని స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి బంద్ చేశారని మండిపడ్డారు. రైతు బీమా పథకం బాగుందని.. కొనసాగించాలని ఈ ప్రభుత్వాన్ని తాను పలుమార్లు కోరానని ఆయన వివరించారు. రాష్ట్రంలో మూడు వేల మంది రైతులు చనిపోయారని.. ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలో 22 కుటుంబాలు రైతు బీమా లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు

బీమా విషయంలో రైతులకు ఎలాంటి భరోసా ఇస్తుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. కొత్త బీమా పథకం వచ్చింది లేదు.. అవుతుందో లేదో తెలియదని పెదవి విరిచారు. అంతవరకు ఈ కుటుంబాల పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని నిలదీశారు. బీఆర్ఎస్ తీసుకొచ్చిన రైతు బీమా పథకాన్ని దేశం మొత్తం అభినందించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతులకు కేసీఆర్ 24 గంటల కరెంట్ ఇస్తే.. ఇప్పుడు అయిదారు గంటలు కూడా రావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ బాధ్యత ముఖ్యమంత్రిదని అన్నారు. కానీ విద్యుత్ కోతల విషయంలో ఉన్నతాధికారులను సస్పెండ్ చేస్తా అంటే ఎలా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు. మూడు నెలల నుంచి రైతు బీమా ఆగిపోయిందని.. ఆ విషయం మీకు తెలుసా? లేదా? అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఈ రైతు కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వానికి ఆయన స్పష్టం చేశారు. రైతు బీమా పథకాన్ని ఎందుకు బంద్ చేశారు.. కేసీఆర్‌కు పేరు వస్తుందనా? లేక రైతుల మీద మీకు ప్రేమ లేదనా? అంటూ సీఎం రేవంత్‌కు చురకలంటించారు.

వెంటనే ఈ బాధిత రైతు కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వానికి సూచించారు. ఎల్ఐసీలో రైతు ప్రీమియం కట్టాలని ప్రభుత్వానికి స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించక పోతే బాధిత రైతు కుటుంబాలతో సీఎం ఇంటిని ముట్టడిస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు హెచ్చరించారు.

గురువారం సిద్దిపేటలో రైతు బీమా రాని కుటుంబాలతో ఎమ్మెల్యే హరీశ్ రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారి సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు భరోసా కల్పించారు. ఈ సమావేశంలో తమ సమస్యలను ఎమ్మెల్యే హరీశ్ రావు దృష్టికి బాధిత కుటుంబాలు తీసుకెళ్లాయి. ఈ నేపథ్యంలో హరీశ్ రావు పై విధంగా స్పందించారు.

# మూడు దశల్లో సమగ్ర భూసర్వే

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ 1936 నాటి నిజాం కాలం సర్వే రికార్డులే ప్రధాన ఆధారాలుగా ఉన్నాయని, కాలక్రమేణా భూముల విభజనలు, సర్వే నంబర్ల ఉపవిభాగాలు పెరగడం, పట్టణీకరణ విస్తరించడం, పరిపాలనా సరిహద్దుల్లో మార్పులు చోటుచేసుకోవడం వంటి కారణాలతో భూముల అసలు హద్దులపై స్పష్టత కొరవడిందన్నారు.

ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శాస్త్రీయ పద్ధతుల్లో సమగ్ర రీసర్వే చేపడుతున్నట్లు వివరించారు.

గతంలో భూముల కొలతలకు ఉపయోగించిన గొలుసులు, కర్రలు, క్రాస్‌స్టాఫ్, మెజరింగ్ టేపుల వంటి సంప్రదాయ పరికరాలకు స్వస్తి పలుకుతూ డీజీపీఎస్, రోవర్లు, జీఐఎస్, క్యూజీఐఎస్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు.

వీటి ద్వారా భూముల కొలతల్లో కచ్చితత్వం పెరగడంతో పాటు సర్వే వివరాలను డిజిటల్ రూపంలో భద్రపరిచి, భవిష్యత్తులో సరిహద్దులపై వివాదా లుతలెత్తకుండాచర్యలు తీసుకోవచ్చన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా రీసర్వే పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం అవసరమైన సాంకేతిక పరికరాలను సమకూరుస్తోందని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇప్పటికే 411 రోవర్లను కొనుగోలు చేశామని, అదనంగా మరో 400 రోవర్ల కొనుగోలుకు టెండర్లు ఖరారయ్యాయని వెల్లడించారు. రోవర్ల వినియోగంతోభూములసర్వేనువేగంగా, కచ్చితత్వంతోనిర్వహించేందుకువీలవుతుందని చెప్పారు.

రీసర్వే పూర్తయిన తర్వాత ప్రతి భూకమతానికి కచ్చితమైన సరిహద్దులను నిర్ణయించి, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఆధార్ తరహాలో ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపునిచ్చేలా భూదార్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. డీజీపీఎస్ ద్వారా సేకరించిన సర్వే సమాచారాన్ని క్యూజీఐఎస్ సాఫ్ట్‌వేర్‌లో నిక్షిప్తం చేసి భూ భారతి పోర్టల్‌లో నమోదు చేస్తామన్నారు.

తెలంగాణ ప్రాంతం లో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వే నంబర్లు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 2 కోట్ల 29 లక్షలకు పెరిగిందని వివరించారు. రాష్ట్రంలోని అన్ని సర్వే నంబర్లకు దశలవారీగా భూదార్ నంబర్లు కేటాయించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందిం చిందని తెలిపారు.

త్వరలో పాలేరులో భూదార్ పట్టాల పంపిణీ

రీసర్వే ద్వారా ప్రతి భూకమతానికి కచ్చితమైన సరిహద్దులు, ప్రత్యేక సర్వే పటాలు సిద్ధమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా భూ యాజమాన్య హక్కులపై స్పష్టత పెరగడంతో పాటు భవిష్యత్తులో భూముల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్ల సమయంలో ఎదురయ్యే సమస్యలను తగ్గించేందుకు వీలవుతుందన్నారు.

తన సొంత నియోజకవర్గమైన పాలేరులోని నేలకొండపల్లి మండలం కొంగర గ్రామ పరిధిలో ఉన్న మొత్తం 665 ఎకరాలలో వందశాతం రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని త్వరలో భూదార్ పట్టాల పంపిణీ చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు.

భూ రీసర్వేలో అధికారులు తప్పనిసరిగా అనుసరించాల్సిన విధానాలపై మంత్రి గారు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో సర్వే నిర్వహించేందుకు వెళ్లే ముందు సంబంధిత పట్టాదారులకు విధిగా ముందస్తు నోటీసులు ఇవ్వాలని సూచించారు. సర్వే నిర్వహించే విషయం భూ యజమానులకు ముందుగానే తెలియజేయడం ద్వారా వారు అందుబాటులో ఉండి తమ భూముల హద్దులను నిర్ధారించుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు.

సర్వేకు ఒకటి రెండు రోజుల ముందు ఆయా గ్రామాల్లో తప్పనిసరిగాచాటింపుచేయాలని సూచించారు.

అదేవిధంగా, గ్రామాల్లోని ప్రభుత్వ భూములకు స్పష్టమైన మార్కింగ్ చేయాలని, గ్రామకంఠం హద్దులను నిర్ధారించిన తర్వాతే సర్వే చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు, ప్రైవేటు భూములు, గ్రామకంఠం పరిధుల విషయంలో ఎలాంటి గందరగోళానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో స్పష్టత తీసుకురావాలని సూచించారు.

సర్వే పూర్తయిన గ్రామాల్లో భూ యజమానుల అభ్యంతరాలను నిబంధనల ప్రకారం స్వీకరించి, పరిశీలించి పరిష్కరించాలని మంత్రి తెలిపారు. సర్వే ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

భూ రీసర్వేను అధికారులు కేవలం ప్రభుత్వ విధిగా భావించకుండా, ప్రజల జీవితాలను ప్రభావితం చేసే అత్యంత కీలక బాధ్యతగా గుర్తించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో, అంకితభావంతో పనిచేసి రీసర్వేను విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు.

సర్వే సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, భూ యజమానులు సంతృప్తి చెందేలా ప్రతి చర్య చేపట్టాలని స్పష్టం చేశారు. ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజా కోణంలోనే ఆలోచించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు.

## తెలంగాణలో తీవ్ర కరవు, 315 మండలాల్లో కరవు ఛాయలు: తుమ్మల నాగేశ్వరరావు

మొదటి పేజీ తరువాయి

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన 'ఖేత్ బచావో అభియాన్' వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వ్యవసాయ సంక్షోభాన్ని ఆయన కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. మద్దతు ధరతో మొక్కజొన్న, జొన్న తదితర పంటలను 100 శాతం కొనుగోలు చేయాలని, ధరల మద్దతు పథకం కింద ఉన్న 25 శాతం కొనుగోలు పరిమితిని ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. రసాయన ఎరువుల ధరలు, సబ్సిడీలను హేతుబద్ధీకరించడంతో పాటు, వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పనలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

ఇదే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన అనధికారిక క్యాబినెట్ సమావేశంలోనూ సుదీర్ఘంగా చర్చ జరిగింది. రాష్ట్రంలోని 315 మండలాల్లో కరవు పరిస్థితులు ఉన్నాయని, వాటిలో 101 మండలాల్లో తీవ్ర కరవు, 214 మండలాల్లో ఓ మోస్తరు కరవు నెలకొందని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. పంట నష్టపోయిన రైతులకు అండగా నిలిచేందుకు రూ. 1,986.89 కోట్లతో కూడిన సహాయ ప్యాకేజీని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది.

గణాంకాల ప్రకారం, జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30 మధ్య రాష్ట్రంలో సాధారణంగా 740.6 మి.మీ. వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 615.5 మి.మీ. మాత్రమే నమోదైంది. అక్టోబర్ 15 నాటికి ఈ వర్షపాత లోటు 23 శాతానికి చేరింది. దీని ప్రభావంతో గత ఏడాదితో పోలిస్తే సాగు విస్తీర్ణం 13.22 లక్షల ఎకరాలు తగ్గి, 126.06 లక్షల ఎకరాలకు పరిమితమైంది. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 3.58 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి.

మరోవైపు, రాష్ట్రంలోని ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు ప్రమాదకర స్థాయికి పడిపోయాయి. 466 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి గాను ప్రస్తుతం కేవలం 209.45 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉంది. ఈ పరిస్థితుల్లో తాగునీటి అవసరాలకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, సాగునీటి విడుదలను పరిమితం చేయాలని అధికారులు ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. కరవును అధికారికంగా ప్రకటించి, కేంద్రం నుంచి గరిష్ఠంగా సాయం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర నివేదికను సిద్ధం చేస్తోంది.

## నీటి ఎద్దడి సమస్య తీవ్రతరం

హైదరాబాద్ అక్టోబరు 17 తెలంగాణ రాష్ట్రంలో నీటి ఎద్దడి సమస్య తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో, ప్రభుత్వం ఈ సమస్యను ఎదుర్కొనేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాభావం ఏర్పడటంతో, రాష్ట్రంలో 11.18 లక్షల ఎకరాల్లో పంటలు నష్టపోతున్నాయని అంచనా వేయబడింది. ఈ క్రమంలో, వివిధ శాఖల అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు అందించారు. గురువారం జరిగిన సమావేశంలో, కరవు పరిస్థితులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రభుత్వానికి పలు ప్రత్యామ్నాయాలను ప్రతిపాదించారు. గత సంవత్సరం 69.19 లక్షల ఎకరాల్లో సాగు చేసిన వరి, ఈ సంవత్సరం 57.04 లక్షల ఎకరాలకు తగ్గింది. నీటి ఎద్దడి కారణంగా పత్తి, వరి పంటలపై తీవ్ర ప్రభావం పడింది. నల్గొండ, జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి జిల్లాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. ముఖ్యంగా 8.93 లక్షల ఎకరాల్లో పత్తి, 1.20 లక్షల ఎకరాల్లో వరి పంటలపై తీవ్ర ఒత్తిడి ఉంది.

ఈ పరిస్థితులను అధిగమించేందుకు, ప్రభుత్వం రూ. 1,986.89 కోట్ల నిధులను అవసరమని అధికారులు ప్రతిపాదించారు. పశుసంవర్ధక శాఖ నుంచి రూ. 86.39 కోట్లు అవసరమని పేర్కొన్నారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్టుల్లో ప్రస్తుతం 270 టీఎంసీల నిల్వ సామర్థ్యానికి, 78.5 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ఇది 71 శాతం లోటు సూచిస్తుంది. గోదావరి నదీ పరివాహక ప్రాజెక్టుల్లో 145.7 టీఎంసీలకు 34 శాతం లోటుతో 96.0 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ముఖ్యంగా సింగూరు జలాశయంలో ప్రస్తుతం కేవలం 3.924 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ఇది డిసెంబర్ వరకు సరిపోతుందని అంచనా. రాష్ట్రంలోని చెరువుల్లో 40 శాతం వాటిలో నాలుగో వంతు కంటే తక్కువ నీరు ఉంది. అందువల్ల, అందుబాటులో ఉన్న నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకు కేటాయించాలని అధికారులు ప్రతిపాదించారు. మిగులు ఉన్న చోట పంటలకు తడి సాగునీరు అందించాలని సూచించారు. సింగూరు, ఎస్సార్‌ఎస్పీ, కాళేశ్వరం, మిడ్ మానేరు, జూరాల, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలను వాయిదా వేయాలని సూచించారు. డిండి, ఎస్సార్‌ఎస్పీ ప్రాజెక్టుల పరిధిలోని ఎత్తిపోతల ద్వారా నీటి నిల్వను పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. రాష్ట్రంలో 34 జలాశయాల ద్వారా 24,001 గ్రామీణ ఆవాసాలకు, 145 పట్టణ స్థానిక సంస్థలకు నీటిని సరఫరా చేస్తున్నారు. సింగూరు జలాశయంలో నీటి నిల్వ 3.92 టీఎంసీలకు పడిపోవడంతో అదనపు పంపులను ఏర్పాటు చేసేందుకు రూ. 84.14 కోట్ల వ్యయంతో ఓ ప్రత్యామ్నాయ ప్రణాళికను సిద్ధం చేశారు. ఏడాది పొడవునా తాగునీటి అవసరాలను తీర్చడానికి అన్ని జలాశయాల్లో తగినంత నీటిని నిల్వ ఉంచాలని, గ్రామాల్లోని చెరువుల్లో పశువుల కోసం తగినంత నీరు ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించారు. అత్యవసర నీటి సరఫరా అవసరాల కోసం ప్రతి జిల్లా కలెక్టర్ దగ్గర రూ. 1 కోటి నిధిని అందుబాటులో ఉంచాలని ప్రతిపాదించారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ పరిధిలో 14.5 లక్షల నల్లా కనెక్షన్ల ద్వారా 1.30 కోట్ల మందికి తాగునీరు అందుతోంది. ఈ ఏడాది డిసెంబర్ నాటికి సింగూరు, మంజీరా జలాశయాల పరిధిలో నీటి సరఫరా కొరత ఏర్పడే అవకాశం ఉందని అంచనా. దీనిని దృష్టిలో ఉంచుకొని రూ. 57.55 కోట్ల వ్యయంతో 9 ప్రత్యామ్నాయ ప్రణాళికల ఆమోదానికి ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు.

5 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం!

తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఇప్పటికే వర్షాభావం మరియు నీటి కొరత కారణంగా పంటల కాపాడుకోవడంలో కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో, తెగుళ్ల సమస్య కూడా రైతులకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రంలో సుమారు 5 లక్షల ఎకరాల్లో పంటలు వివిధ రకాల తెగుళ్ల బారిన పడుతున్నాయి. వ్యవసాయ శాఖ ఈ విషయాన్ని గుర్తించింది. రైతులు ఈ సమస్య వల్ల మరింత నష్టం వాటిల్లుతుందేమోనని తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం చాలా జిల్లాల్లో వరి పంట అంకుర దశకు చేరుకుంది. కొన్ని జిల్లాల్లో కాత మొదలవుతోంది. వర్షాలు లేకపోవడంతో, వరి పొలాల్లో ఆకు ఎండు తెగులు, కాండం తొలిచే పురుగులు, ఆకు ముడత తెగుళ్లు మొదలయ్యాయి.

వరంగల్, కరీంనగర్, జగిత్యాల, ములుగు, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, నిర్మల్, కొత్తగూడెం, సూర్యాపేట, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో సుమారు 2.5 లక్షల ఎకరాల్లో ఈ తెగుళ్ల సమస్య తీవ్రంగా ఉంది. రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు, కానీ ఫలితం లేకుండా పోతున్నాయి. ప్రభాకర్ రావు అనే రైతు, వరంగల్ జిల్లాలో 4 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నాడు. అతను చెప్పినట్లుగా, విపరీతమైన ఎండలు మరియు వర్షాభావం కారణంగా పంట తెగుళ్ల బారిన పడింది. అరికట్టడానికి రూ. 25 వేలతో పురుగు మందులు పిచికారీ చేశాడు, కానీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఈ పరిస్థితి రైతులకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇంకా, పత్తి పంట ప్రస్తుతం కాయలు పగిలి దూది బయటకు వచ్చే దశలో ఉంది. ఈ సమయంలో, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, మహబూబ్‌నగర్, మెదక్, ఖమ్మం జిల్లాల్లో సుమారు లక్ష ఎకరాల్లో గులాబీ రంగు పురుగు, తామర పురుగులు, పచ్చ పురుగుల దాడి కనిపిస్తోంది. ఈ తెగుళ్లు మొక్కల ఆకులు, కాండం, వేర్లు కుళ్ళిపోయి మొక్కలు వాడిపోతున్నాయి. కాయల్లో పత్తి నాణ్యత మరియు దిగుబడి కూడా తగ్గుతోంది. శంకర్ అనే రైతు, మహబూబాబాద్ జిల్లాలో రెండు ఎకరాల్లో పత్తిని సాగుచేస్తున్నాడు. వర్షాలు లేకపోవడంతో, బావి నీళ్లతోనే పంటను బతికిస్తున్నాడు. కానీ ఇటీవల పంటకు గులాబీరంగు తెగులు వస్తున్నాయి. దీనివల్ల కాయ నుంచి పత్తి రావటం లేదు. దీంతో దిగుబడి రాదేమోనని భయంగా ఉంది. మొక్కజొన్న పంట కూడా ప్రస్తుతం పాల దశ దాటి గింజ గట్టిపడే దశకు చేరుకుంది. ఈ సమయంలోనే వర్షాలు లేకపోవటంతో కాండం కుళ్లు తెగులు, ఆకుమచ్చ తెగులు, కుంకుమ తెగుళ్లు వస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5.30 లక్షల ఎకరాల్లో కంది పంటకు పురుగుల బెడద ఏర్పడింది.

ముఖ్యంగా కాయ తొలిచే పురుగు సోకింది. సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో సుమారు 72,000 ఎకరాల్లో ఈ పురుగు కాయలను పాడు చేస్తోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్?, రంగారెడ్డి జిల్లాల్లో సుమారు 12,000 ఎకరాల వేరుశనగ పంటకు పొగాకు లద్దె పురుగు సోకింది. మిరప, టమోటా, వంకాయ బంతి పూల పంటలకు సంబంధించి మరో 22,000 ఎకరాల్లో మొక్క కుళ్లు తెగులు తీవ్ర సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో, పంట నష్టాన్ని నివారించేందుకు రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. వారు క్షేత్రస్థాయిలో పర్యటించి, రైతులకు నివారణ నియంత్రణ చర్యల గురించి వివరించాలని సూచించారు.

## పార్టీ ప్రభావం తక్కువ.. అభ్యర్థి ప్రభావం ఎక్కువ !
## కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు

హైదరాబాద్ అక్టోబరు 17 తెలంగాణలో రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వేడి అప్పుడే రాజకీయ వర్గాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఎమ్మెల్సీ పోరుకు సంబంధించి అధికార కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ ముందస్తు ప్రచారంలో జోరు పెంచగా, ప్రతిపక్ష బీఆర్ఎస్ , బిజెపి మాత్రం ఇప్పటికీ తమ అభ్యర్థులను ఖరారు చేయలే మల్లగుల్లాలు పడుతున్నాయి.

పట్టభద్రుల ఎన్నికల్లో సాధారణ ఎన్నికల మాదిరిగా కాకుండా ఓటర్ల నమోదు ప్రక్రియే అత్యంత కీలకం కావడం, అభ్యర్థి ఎవరో తేలితే తప్ప క్షేత్రస్థాయి క్యాడర్‌లో పూర్తిస్థాయిలో ఉత్సాహం రాకపోవడంతో ఆయా పార్టీల్లో అంతర్గత చర్చలు తుదిదశకు చేరుకున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తోంది. అభ్యర్థుల ఎంపికలో వేగం పెంచడమే కాకుండా, గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు బాధ్యతను నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులకు అప్పగించింది. పట్టభద్రులను నేరుగా కలిసి ఓటర్లుగా నమోదు చేయించడంలో కాంగ్రెస్ శ్రేణులు ఇప్పటికే క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తున్నాయి. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, ఉద్యోగ నియామకాల ప్రచారాన్ని పట్టభద్రుల వద్దకు తీసుకెళ్తూ, ఓటర్ల నమోదును ఓ సవాలుగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రచారంలో ముందంజలో ఉన్నాయి. మరోవైపు బీజేపీలో పట్టభద్రుల ఎమ్మెల్సీ టికెట్ కోసం తీవ్ర పోటీ నెలకొంది. [illegible] హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు మళ్లీ రేసులో ముందున్నారనే ప్రచారం బలంగా సాగుతోంది. ఆయనతో పాటు పార్టీ ముఖ్య నేతలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కూడా టికెట్ రేసులో ఉండటంతో అభ్యర్థిత్వం కొలిక్కిరావడం లేదు. ముగ్గురు చొప్పున అభ్యర్థుల పేర్లతో కూడిన నివేదికలను రాష్ట్ర కమిటీ కేంద్ర నాయకత్వానికి పంపినట్లు సమాచారం. అయితే, పార్టీ అభ్యర్థిపై అధికారిక స్పష్టత వచ్చే వరకు స్థానిక క్యాడర్ సంపూర్ణంగా ఓటర్ల నమోదు ప్రక్రియలో పాల్గొనలేకపోతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విపక్ష బీఆర్ఎస్ పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. వరుస ఎన్నికల పరాజయాల తర్వాత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాన్ని దక్కించుకోవడం ద్వారా మళ్లీ పుంజుకోవాలని ఆ పార్టీ భావిస్తోంది. అయితే పట్టభద్రుల నియోజకవర్గాలు విస్తారంగా ఉండటంతో పాటు ప్రచార వ్యయం కూడా అధికంగా ఉండే అవకాశం ఉండటంతో, ఆర్థికంగా బలంగా ఉన్న నేతల వైపే అధిష్టానం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. క్షేత్రస్థాయిలో పట్టు ఉండి, ఆర్థిక వనరులను సమకూర్చుకోగల సీనియర్ నేతలతో బీఆర్ఎస్ అధిష్టానం సంప్రదింపులు జరుపుతోంది. సరైన అభ్యర్థి దొరకడంలో జరుగుతున్న జాప్యం వల్ల జిల్లాల్లో బీఆర్ఎస్ క్యాడర్ దిశానిర్దేశం లేక వేచిచూసే ధోరణిలోనే ఉండిపోయింది. పట్టభద్రుల ఎన్నికల్లో పార్టీ గుర్తు కంటే అభ్యర్థి వ్యక్తిగత ఇమేజ్, విద్యావంతులలో ఉన్న ప్రజాదరణ, ముందస్తు ప్రచారమే ప్రధాన పాత్ర పోషిస్తాయి.

అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఓటర్ నమోదులో వేగం చూపిస్తుంటే, బిజెపి అర్బన్ ప్రాంతాల్లో ఉన్న తన సాంప్రదాయ ఓటు బ్యాంకుపై ధీమాతో ఉంది. ఇక బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ వ్యతిరేక ఓటును ఆకర్షించాలని చూస్తోంది. కానీ, అభ్యర్థుల ప్రకటన ఆలస్యమయ్యే కొద్దీ ఆయా పార్టీల క్యాడర్‌లో క్రియాశీలత తగ్గి, ఓటర్ల నమోదు ప్రక్రియ మందగించే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమరం రోజురోజుకూ ఆసక్తికరంగా మారుతోంది.

కాంగ్రెస్ తన స్పీడ్‌తో ప్రత్యర్థులపై ఒత్తిడి పెంచుతుంటే, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు వీలైనంత త్వరగా అభ్యర్థులను ఖరారు చేసి ప్రకటన విడుదల చేయాలని భావిస్తున్నాయి. రాబోయే కొద్ది రోజుల్లో ప్రధాన పార్టీలన్నీ అభ్యర్థులను రంగంలోకి దించితే తప్ప పట్టభద్రుల నియోజకవర్గాల్లో అసలైన పొలిటికల్ హీట్ మొదలయ్యే అవకాశం కనిపించడం లేదు

# వ్యవసాయ మోటార్ల చోరీ కేసులను ఛేదించిన పోలీసులు

### ఐదు కేసుల్లో ఏడుగురు నిందితుల అరెస్ట్.. రూ.2.80 లక్షల విలువైన సామగ్రి స్వాధీనం

**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 17 :** ఖమ్మం జిల్లాలోని వీఎం బంజర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వ్యవసాయ పొలాల్లో విద్యుత్ మోటార్లు, కేబుల్ వైర్లు చోరీ చేస్తున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఐదు చోరీ కేసులను ఛేదించి, ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.2.80 లక్షల విలువైన వ్యవసాయ విద్యుత్ మోటార్లు, కేబుల్ వైర్లు, మోటార్ బాక్సును స్వాధీనం చేసుకున్నారు.



వీఎం బంజర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నంబర్లు 196/2026, 197/2026, 198/2026, 199/2026, 200/2026 కేసులపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించారు. విచారణలో ఆయా చోరీ కేసుల్లో వారి ప్రమేయం ఉన్నట్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.



ఏడుగురు నిందితుల వివరాలు

1. రావూరి పవన్ కల్యాణ్ --- గణేశ్‌పాడు గ్రామం, పెనుబల్లి మండలం.
2. జొన్నలగడ్డ నాగరాజు --- కోకిలంపాడు గ్రామం, తిరువూరు మండలం.
3. కల్లం జగన్ --- గణేశ్‌పాడు గ్రామం, పెనుబల్లి మండలం.
4. ఎస్.కె. రఫీ --- పాత కరాయిగూడెం గ్రామం, పెనుబల్లి మండలం.
5. రావూరి నాగేశ్వరరావు --- గణేశ్‌పాడు గ్రామం, పెనుబల్లి మండలం.
6. రావూరి సాలు అలియాస్ సల్మాన్ --- ముత్తగూడెం గ్రామం, పెనుబల్లి మండలం.
7. రావూరి లక్ష్మణరావు అలియాస్ వరప్రసాద్ --- పెనుబల్లి గ్రామం, మండలం.

వీరిలో రావూరి పవన్ కల్యాణ్‌పై గతంలో వీఎం బంజర్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు, జొన్నలగడ్డ నాగరాజుపై ఒక కేసు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు.

రూ.2.80 లక్షల విలువైన సామగ్రి స్వాధీనం

నిందితుల నుంచి పోలీసులు ఏడు వ్యవసాయ విద్యుత్ మోటార్లు, 200 మీటర్ల కేబుల్ వైర్లు, ఒక మోటార్ బాక్సును స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.2,80,000 ఉంటుందని అంచనా వేశారు.

నలుగురికి న్యాయ రిమాండ్

ఈ ఐదు కేసులకు సంబంధించి ఏడుగురు నిందితులను అరెస్ట్ చేయగా, వారిలో నలుగురిని న్యాయస్థానంలో హాజరుపరిచి న్యాయ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

వ్యవసాయ పొలాల్లో విద్యుత్ మోటార్లు, కేబుల్ వైర్లు, ఇతర పరికరాలను చోరీ చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. రైతులు తమ వ్యవసాయ పరికరాల రక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

పోలీసు సిబ్బందికి ఏసీపీ అభినందనలు

ఐదు చోరీ కేసులను విజయవంతంగా ఛేదించిన సత్తుపల్లి ఏసీపీ వసుంధర యాదవ్, ఐపీఎస్, సత్తుపల్లి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్, వీఎం బంజర్ సబ్‌ఇన్‌స్పెక్టర్‌తో పాటు కేసుల దర్యాప్తులో పాల్గొన్న పోలీసు సిబ్బందిని అభినందించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా సర్వోత్తమ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

### కాంగ్రెస్ శ్రేణులంతా కృషి చేయాలి
### సత్తుపల్లి సన్నాహక సమావేశంలో
### ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి పిలుపు

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 17:** ఖమ్మం - నల్లగొండ- వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషి చేయాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.



సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశంలో ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి క్షేత్రస్థాయిలో పటిష్ఠమైన కార్యాచరణతో ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు సూచించారు.



మూడు తరాలుగా కాంగ్రెస్ నేపథ్య నాయకుడు

ఖమ్మం జిల్లాలో వెంకన్నగా, నల్గొండ జిల్లాలో దామన్నగా పేరుపొందిన నాయకుల సేవలు ప్రజలకు సుపరిచితమని ఎంపీ పేర్కొన్నారు. రాంరెడ్డి కుటుంబం కాంగ్రెస్ పార్టీకి చిరకాలంగా సేవలందిస్తోందని, ఆ కుటుంబం నుంచి వచ్చిన ఉన్నత విద్యావంతుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అని వివరించారు. పట్టభద్రుల సమస్యలు, వారి ఆకాంక్షలను శాసనమండలిలో సమర్థంగా ప్రస్తావించేందుకు ఆయనకు అవకాశం కల్పించాలని కోరారు. భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలి

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువు నవంబరు 6వరకే ఉందని, అర్హులైన పట్టభద్రులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకునేలా చూడాలని ఎంపీ సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో పట్టభద్రులను గుర్తించి, ఆన్‌లైన్‌లో ఓటరుగా నమోదు చేసుకునే విధానంపై అవగాహన కల్పించాలని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన, మహిళా నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ టన్నెల్ పనులపై ఖమ్మం ఎంపీ క్షేత్రస్థాయి పరిశీలన

### బురదలో నడుస్తూ పురోగతిని పరిశీలించిన రఘురాం రెడ్డి



**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 17:** సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సత్తుపల్లి మండలం యతాలకుంట గ్రామం వద్ద ప్రాజెక్టు టన్నెల్ ప్రాంతానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణతో కలిసి వెళ్లారు.

బురదలో నడుస్తూ టన్నెల్ ప్రాంతానికి చేరుకున్న ఎంపీ.. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి, పురోగతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రాజెక్టు పనుల ప్రస్తుత పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించడంతోపాటు, పనులకు సంబంధించిన వివరాలను అధికారులతో చర్చించారు.



ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ , జిల్లా అటవీశాఖ అధికారి, కల్లూరు సబ్ కలెక్టర్, సర్పంచులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ రోజుకు చేరిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల నిరావాదిక సమ్మె

### డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె విరమించాం
### NHM జేఏసీ నాయకురాలు శ్వేత

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 17 ఏటూరు నాగారం** తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులుగా పనిచేస్తున్న 17వేల మంది ఉద్యోగులు 20 సంవత్సరాల నుంచి నాన్న కష్టాలు పడి రోగుల పట్ల సేవలందించిన తరుణంలో ఇప్పటివరకు ప్రభుత్వాలు జాతీయ ఆరోగ్య మిషన్ లో పనిచేస్తున్న ఉద్యోగులందరూ చాలీచాలని వేతనాలతో జీవనం గడుపుతున్నారని పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వాలు జీతాలు పెంచి ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను రెగ్యులరేషన్ చేసి సమాన పనికి సమాన వేతనం మహిళలకు ప్రసిద్ధి సెలవులు తో కూడిన వేతనం అలాగే 60వ జీవ ప్రకారము పెరిగిన జీతాలు వెంటనే అందజేయాలని కోరారు భారతదేశంలో ఏడు రాష్ట్రాలు ఎన్ని హెచ్ఎం ఉద్యోగులను రెగ్యులరేషన్ చేస్తూ అన్ని క్యాడర్ల ఉద్యోగులను పర్మినెంట్ చేసి హెల్త్ కార్డులు అందజేశారు అలాగే తెలంగాణ ప్రభుత్వం కూడా ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను రెగ్యులరేషన్ చేస్తూ పెరిగిన జీతాలు వెంటనే ఏర్పాటు చేయాలని ప్రతి ఉద్యోగునికి హెల్త్ కార్డులు అందజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గంగాధర్ సుమలత మానస సంధ్య సంపున సౌజన్య సుశీల రాజేష్ దేవరాజ్ కృష్ణ మురళి తదితరులు పాల్గొన్నారు



# మహాశక్తి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

### కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో కలిసి ప్రత్యేక పూజలు

కరీంనగర్ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయంలో మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆహ్వానం మేరకు ఆయన మహాశక్తి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ ఎమ్మెల్యే కవ్వంపల్లికి స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరూ కలిసి మహాశక్తి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, గోపు మల్లారెడ్డి, జువ్వాడి మన్మోహన్ రావు, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి రాజలింగం, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, తమిశెట్టి రాజేష్, రామినేని రమణయ్య, కనకం అశోక్, రాపాక రాజేశ్వర్, కుంభం చిరంజీవి, కొత్తిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మందల సంపత్ రెడ్డి, ముక్కెర సతీష్ కుమార్, ఏ. రామాంజనేయులు, దూలం వీరస్వామి, విశ్వనాథుల వీరకుమార్, గుడాల మహేందర్ ,కంకణాల అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

# దసరాకు హైడ్రా పోలీస్ స్టేషన్

హైదరాబాద్ అక్టోబరు 17 హైడ్రా పరిధిలోని సరస్సులు, చెరువులు, రోడ్లు, పార్కులు, లేఅవుట్?లలోని ఖాళీ స్థలాలను ఆక్రమించిన వారిపై క్రిమినల్? కేసులు నమోదు చేయడానికి హైడ్రా పోలీస్? స్టేషన్? సిద్ధమవుతోంది. ఇటీవల అమల్లోకి వచ్చిన క్యూర్? చట్టంతో, హైడ్రా కోసం ప్రత్యేక పోలీస్? స్టేషన్? ఏర్పాటు చేయడం, అధికారాలపై స్పష్టత ఇవ్వడం జరిగింది. అయితే, ఈ చట్టాన్ని ఎలా అమలు చేయాలో సంబంధించి మార్గదర్శకాలు త్వరలో విడుదల కానున్నాయి. దసరా పండుగకు ముందు లేదా పండుగ తర్వాత ఈ కార్యకలాపాలు ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో, హైడ్రా, మూడు మున్సిపల్? కార్పొరేషన్ల అధికారుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో హైడ్రా పరిధి, క్యూర్? చట్టం కల్పించిన అధికారాలు, వాటిని ఎలా అమలు చేయాలో వివరిస్తారు. సెక్షన్? 241(3) ప్రకారం, క్యూర్? చట్టంలోని 28వ అధ్యాయం, సెక్షన్? 241(3) హైడ్రా స్పష్టం చేస్తోంది. ఈ సెక్షన్ల కింద క్రిమినల్? కేసులు నమోదు చేయవచ్చు. ప్రభుత్వ ఉద్యోగి విధులను అడ్డుకోవడం, ఉద్యోగిపై దాడి చేయడం, జలాశయాలను కలుషితం చేయడం వంటి చర్యలకు ఈ సెక్షన్లు వర్తిస్తాయి. అయితే, ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా లేదా కమిషనర్? సిఫార్సుతో కేసులు నమోదు చేయాలా అనే విషయాన్ని ప్రభుత్వం స్పష్టం చేయాల్సి ఉంది. ఈ కేసులపై నాంపల్లిలోని తొమ్మిది మెట్రోపాలిటన్? మెజిస్ట్రేట్? కోర్టులో విచారణ జరగనుంది. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై రెవెన్యూ అధికారులు ఇచ్చే ఫిర్యాదుల ఆధారంగా హైడ్రా చర్యలు తీసుకుంటుందని కమిషనర్? ఏవీ.రంగనాథ్? తెలిపారు. కప్రా చెరువు పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయని, రూ.35 కోట్ల ఖర్చుతో చేపట్టిన ఈ పనులు 450 రకాల వలస పక్షులకు ఆవాసంగా మారాయని హైడ్రా బుధవారం మీడియాకు వెల్లడించింది.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**గ్రామ సర్పంచ్ స్వప్న సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బతుకమ్మలు వేయడానికి నీరు లేకపోవడంతో ట్యాంకర్ల తో నీరు నింపిన సర్పంచ్ స్వప్న సురేందర్ గౌడ్**

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 17 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అందోల్ నియోజకవర్గం పుల్కల్ మండల పరిధిలో గల ఎస్,ఇటిక్యాల,గ్రామంలో, గ్రామ సర్పంచి స్వప్న సురేందర్ గౌడ్,ఆధ్వర్యలో గ్రామంలోని మహిళలు ఆడపిల్లలు, బతుకమ్మను అందమైన రంగురంగుల పూలతో పేర్చి ఆటపాటలతో ఆనందోత్సవాల మధ్య పండుగను ఘనంగా జరుపుకున్నారు, అందరితోపాటు గ్రామ సర్పంచ్ స్వప్న బతుకమ్మ ఆడారు,ఈ సందర్భంగా గ్రామ సర్పంచి స్వప్న సురేందర్ గౌడ్, మాట్లాడుతూ, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో, ఆనందోత్సవాల మధ్య జరుపుకునే ఈ పండగ, తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు, ప్రతీకగా నిలుస్తుందని, బతుకమ్మను తెలంగాణ ఇంటి మహాలక్ష్మిగా భావిస్తారని పేర్కొన్నారు, గ్రామంలోని హనుమాన్ టెంపుల్ వద్ద,ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ యొక్క బతుకమ్మ వేడుకలు నిర్వహించారు, వర్షాభావ పరిస్థితులవల్ల గ్రామ పరిధిలోని ఏ చెరువులో కూడా నీరు లేకపోవడంతో, గ్రామ సర్పంచ్ ప్రత్యేకచొరవ తీసుకొని, వాటర్ ట్యాంకర్ల తోటి గ్రామ చెరువులో కొంతమేర నీటిని నింపారు, దీంతో గ్రామప్రజలు సంతోషపడి, ఆనీటిలో బతుకమ్మలను వదిలారు,ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు


గ్రామ సర్పంచ్ స్వప్న సురేందర్ గౌడ్ వారి ఫ్యామిలీ బతుకమ్మ సంబరాలు



# పట్లూర్ గ్రామంలో బతుకమ్మ సంబరాలు



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 17 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూర్ గ్రామంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు బతుకమ్మ పండుగ సంబరాలు గ్రామ పెద్దలు మహిళలు ఆడబిడ్డ లు ఎంతో ఘనంగా అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నట్టు తెలిపారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు మహిళ సంఘాల అక్క చెల్లెలు గ్రామ ప్రజ లు పండగ ఘనంగా నిర్వహించడం జరిగిందని గ్రామ సర్పంచ్ పరుశురాం గ్రామ పెద్దలు యువకులు బతుకమ్మ సంబరాల్లో పెద్ద ఎత్తున పాల్గొని సంతోషంగా పండుగ జరుపుకోవడం జరిగిందని తెలిపారు





## బిహెచ్ఎల్ లోని ఎంఐజి ఫంక్షన్ హాల్ లో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న పీఏసీ చైర్మన్ గాంధీ



**శేర్లింగంపల్లి (ప్రజాబలం ప్రతినిధి నరేష్) అక్టోబర్ 17** శేరిలింగంపల్లి నియోజక వర్గం ప్రాంతం లోని ఓల్డ్ ఎం ఐ జి ఫంక్షన్ హాల్ లోని వారం రోజు మధ్యాహ్నం దసరా నవరా త్రి ఉత్సవాలలో భాగంగా మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్ కాలనీవాసులు భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేర్లింగంపల్లి పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని భక్తు లకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ప్రాంగణం లో చీరెలను భక్తులకు వేలంపాట ద్వారా దక్కించుకున్న భక్తులకు అమ్మవారి ఊరేగింపు ఈనెల 22 తేదీన మోయగానే ఆ రోజే తీసు కోవచ్చని అమ్మవారి సహ కమిటీ సభ్యులు అన్నారు. అలాగే అమ్మవారి ముక్కు పుడక 1.5 గ్రాములది వేలం పాట పాడగా ఓ భక్తురాలు90 వేలకు వేలం పాట పాడారు. అనంతరం కాలనీ చెందిన భక్తుల తోపాటు పలువురు పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మోహన్ గౌడ్ మాట్లాడుతూ.. శ్రీ దుర్గా దేవి దివ్య ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు,ఆయురా రోగ్యాలు, ఐశ్వర్యం, శాంతి, సమృద్ధి వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా ఆకాం క్షిస్తున్నామన్నారు. కార్యక్రమంలో చందానగర్ డివిజన్ మాజీ కార్పొరే టర్ మంజుల రఘునాథ్ రెడ్డి, 111 డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి తదితరులు పాల్గొన్నార

# ఆలయాన్ని సందర్శించిన డాక్టర్ కోట నీలిమ

**సనత్ నగర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్) అక్టోబర్ 17** దసరా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ పండుగను పురస్క రించుకుని స్థానిక శ్రీ హనుమాన్ ఆలయాన్ని టీపీసీసీ సభ్యురా లు, సనత్ నగర్ నియోజకవర్గ ఇన్ చార్జి డాక్టర్ కోట నీలిమ సందర్శించారు.

ఈ సందర్భంగా ఆలయ బోర్డు సభ్యులు ఆమెకు ఘన స్వాగతం పలికి దసరా శు భాకాంక్షలు తెలిపారు. ఆలయానికి సంబం ధించిన సమస్యలను డాక్టర్ కోట నీలిమ స్వయంగా అడిగి తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇవ్వడంతో ఆలయ బోర్డు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలకు, భక్తులకు మరిన్ని సేవలు అందించాలని,ఆలయ అభి వృద్ధికి సహకారం కొనసాగిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుడిగె సత్యనారాయణ, డివిజ న్ అధ్యక్షులు రవి కిరణ్, కృష్ణ కుమార్, ఆలయ బోర్డు సభ్య లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పలుక ఆనుమయ్య 65 సంవత్సరాలు ఆర్టీసీ బస్సు ఢీకొని మృతి



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 17 ఏటూరునాగారం** ఏటూరునాగారం మండల కేంద్రంలోని తాళ్లగడ్డ వద్ద పలక అనుమయ్య 65 సంవత్సరాలు రోడ్డు దాటుతుండగా అతివేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు తాకడంతో అక్కడికక్కడే మృతి చెందాడు దీనితో కుటుంబ సభ్యులు ఏటూరు నాగారం సామాజిక వైద్యశాలకు తరలించి పరీక్షించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారణ చేశారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురిలో భద్రపరిచారు దీనిపై స్థానిక ఎస్సై మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

163 జాతీయ రోడ్డుపై ప్రమాదాలు జరగడానికి ముఖ్య కారణంగా రోడ్లు సరిగా లేకపోవడంతో రోడ్డుపై భారీ ఎత్తున గుంతలు పడడం దీని వలన వాహనాలు అదుపుతప్పి బాటసారులను తాకే ప్రమాదాలు ఉన్నాయని గ్రామస్తులు తెలుపుతున్నారు వెంటనే అధికారులు గుంతలను పూడ్చి ప్రయాణికుల ప్రాణాలు కాపాడవలసిందిగా అధికారులను కోరుతున్నారు

## అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ రూరల్ ప్రజాబలం ప్రతినిధి (అక్టోబర్ -17)** ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామాలు అభివృద్ధి చెందాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు.

వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామంలో కొలువుదీరిన శ్రీ దుర్గాదేవి అమ్మవారిని ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ మండపంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారికి పూజలు సమర్పించారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులు పొంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలందరికీ అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో జీవించాలని, గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.



## అక్రమ పేలుడు పదార్థాలు స్వాధీనం ఒకరి అరెస్ట్

కరీంనగర్ విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు సైదాపూర్ మండలం సోమారం గ్రామ శివారులో వ్యవసాయ బావి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతంలో దాడి నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమ పేలుడు పదార్థాలు కలిగి ఉన్నట్లు గుర్తించి రామడుగు మండలం శ్రీరాములపల్లె గ్రామానికి చెందిన వేముల భూమయ్య ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 475 జిలెటిన్ స్టిక్స్, సుమారు 3,000 మీటర్ల డిటోనేటింగ్ వైర్ 3 బండిళ్లు,రెండు కంప్రెసర్ ట్రాక్టర్లు నంబర్లు: టా 02 జఆ 2690, ఎఉ 02 ం 0082 స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలు, కంప్రెసర్ ట్రాక్టర్లను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం సైదాపూర్ పోలీసులకు అప్పగించారు.

## ఆల్ ఇండియా ట్రెక్కింగ్ క్యాంపుకు చిట్వేలి ఎన్సీసీ విద్యార్థులు

చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి ట్రూప్ విద్యార్థులు చెంజి అక్షయ , గోర్ల వైష్ణవి, ఆవుల రమ్య కేరళం రాష్ట్రంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి ఆల్ ఇండియా ట్రెక్కింగ్ క్యాంపుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎన్సిసి ట్రూప్ కమాండర్ పసుపుల రాజశేఖర్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ నుంచి 27వ తేదీ వరకు కేరళం రాష్ట్రంలోని ఇడుక్కి జిల్లా కులమావు ప్రాంతంలో ఈ ట్రెక్కింగ్ క్యాంపు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాతీయ స్థాయి ట్రెక్కింగ్ శిబిరంలో కేరళ, లక్షద్వీప్, కర్ణాటక గోవా, మహారాష్ట్ర, తమిళనాడు, పాండిచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డైరెక్టరేట్ ప్రాంతాలకు చెందిన ఎన్సీసీ క్యాడెట్లు పాల్గొంటారని తెలిపారు. ఈ క్యాంపు ద్వారా విద్యార్థుల్లో సాహసోపేతమైన ఆలోచనలు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, జాతీయ సమైక్యతా భావం పెంపొందుతాయనిఅన్నారు.

# "రణబాలి" సినిమా మా కెరీర్ లో గర్వపడే సినిమాగా మిగిలిపోతుంది – హీరో విజయ్ దేవరకొండ




విజయ్ దేవరకొండ హీరోగా నటించిన భారీ పాన్ ఇండియా మూవీ "రణబాలి". ఈ సినిమాకు రాహుల్ సంకృత్యన్ దర్శకత్వం వహించారు. రశ్మిక మందన్న హీరోయిన్ గా నటించారు. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై "రణబాలి" సినిమాను ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హ్యూజ్ బడ్జెట్ తో నిర్మించారు. ఈ రోజు వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన "రణబాలి" సినిమా అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తూ బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి తమ హ్యాపీనెస్ షేర్ చేసుకున్నారు మూవీ టీమ్.

కో ప్రొడ్యూసర్ అనురాగ్ పర్వతనేని మాట్లాడుతూ – నేను ఈ సినిమాకు కో ప్రొడ్యూసర్ గా కంటే రశ్మిక, విజయ్ కు అభిమానిని. ఈ సినిమా చూస్తున్నప్పుడు ఒక ఫ్యాన్ గా గర్వపడ్డాను. విజయ్, రశ్మిక అభిమానులు అందరికీ అదే ఫీల్ కలిగి ఉంటుంది. విజయ్ గారి విశ్వరూపం తెరపై చూశారు. అన్ని విధాలా ప్రేక్షకులు మా సినిమాను అప్రిషియేట్ చేస్తున్నారు. ఇలాంటి మంచి మూవీ చేసిన మా డైరెక్టర్ కు థ్యాంక్స్. మల్టిపుల్ హై ఎపిసోడ్స్ కు థియేటర్స్ లో ప్రేక్షకులు ఊగిపోతున్నారు. అన్నారు.

మైత్రీ డిస్ట్రిబ్యూటర్ శశిధర్ మాట్లాడుతూ – మా సినిమాకు మార్నింగ్ టు మ్యాట్నీ ఇప్పుడు ఫస్ట్ షో..ప్రతి షో కు ప్రేక్షకుల ఆదరణ పెరుగుతోంది. జిల్లాల నుంచి కూడా మంచి ఫీడ్ బ్యాక్ ఉంది. ఫ్యామిలీ ఆడియెన్స్ మా సినిమాకు బాగా కనెక్ట్ అవుతున్నారు. విజయ్ గారి కష్టం సినిమాలోని ప్రతి సీన్ లో కనిపిస్తుంటుంది. తెలుగు ప్రేక్షకులు ఇలాంటి మంచి సినిమాను గుండెల్లో పెట్టుకుంటారు. విజయ్, రశ్మిక గారి సీన్స్ కు హ్యూజ్ రెస్పాన్స్ ఉంది. మా ప్రొడ్యూసర్ రవి గారు, నవీన్ గారి ప్యాషన్ మూవీ ప్రొడక్షన్ మొత్తంలో కనిపిస్తోంది. అన్నారు.

ప్రొడ్యూసర్ రవిశంకర్ మాట్లాడుతూ – మేము ఈవెంట్స్ లో చెప్పినట్లు రశ్మిక, విజయ్ గారి ఎపిసోడ్స్ అన్నింటికీ సూపర్బ్ రెస్పాన్స్ వస్తోంది. వారి సీన్స్ రియలెస్టిక్ ఫీల్ తో ఆథెంటిక్ గా ఉన్నాయని ప్రశంసలు వస్తున్నాయి. యాక్షన్ ఎపిసోడ్స్, క్లైమాక్స్..ఇలా మేము ఎక్కడైతే ప్రేక్షకులు బాగా రెస్పాండ్ అవుతారని అనుకున్నామో అలాంటి అన్ని సందర్భాలకు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. థియేటర్స్ లో ప్రేక్షకుల స్పందన చూసి చాలా హ్యాపీగా ఫీలవుతున్నాం. రన్ టైమ్ కాస్త తగ్గిస్తే బాగుండును అనేవి చిన్న చిన్నవి చెబుతున్నారు. పీరియాడిక్ మూవీస్ లో కథ కోసం కొంత రన్ టైమ్ తీసుకుంటుంది. అయితే మ్యాట్నీ, ఫస్ట్ షోస్ కు అవన్నీ సర్దుకుని, ఆడియెన్స్ గ్రోత్ కనిపిస్తోంది. ఒక పెద్ద నెంబర్ ను బాక్సాఫీస్ వద్ద రణబాలి క్రియేట్ చేస్తుందని నమ్ముతున్నాం. ఏపీ తెలంగాణ లో ఫ్యామిలీ ఆడియెన్స్ మా సినిమాను బాగా చూస్తున్నారు. సుకుమార్ గారి వైఫ్ తబిత గారు కాల్ చేసి తనకు మూవీ చాలా బాగా నచ్చిందని చెప్పారు. మీరు థియేటర్స్ కు వెళ్తే రణబాలి ప్రపంచంలోకి వెళ్లి ఎంజాయ్ చేస్తారు. అన్నారు.

ప్రొడ్యూసర్ నవీన్ యెర్నేని మాట్లాడుతూ – ఈ రోజు ఉదయం నుంచే యూఎస్ నుంచి మంచి టాక్ విన్నాం. అలాగే ఏపీ, తెలంగాణలోని అన్ని ఏరియాల నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వస్తోంది. నేను థియేటర్స్ కు వెళ్లి అక్కడ ఆడియెన్స్ నుంచి వస్తున్న స్పందన చూసి హ్యాపీగా ఫీలయ్యాను. విజయ్, రశ్మిక గారి పెయిర్ ను, వారి సీన్స్ ను ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తున్నారు. ఈ సినిమా ఇప్పుడే మొదలైంది. ఈ సినిమా విజయ్ గారి కెరీర్ లో హ్యూజ్ సక్సెస్ అవుతుందని నమ్ముతున్నాం. ఇలాంటి మంచి మూవీని మా బ్యానర్ కు ఇచ్చినందుకు డైరెక్టర్ రాహుల్ కు థ్యాంక్స్. అన్నారు.

డైరెక్టర్ రాహుల్ సంకృత్యన్ మాట్లాడుతూ – మేము సినిమా తీసిన ఉద్దేశాన్ని అర్థం చేసుకుని ఆదరిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులకు థ్యాంక్స్. మార్నింగ్ సోషల్ మీడియాలో ఏవేవో వచ్చాయి గానీ తెలుగు మీడియా సినిమా చూసినప్పటి నుంచి మంచి పాజిటివ్ టాక్ వింటూ వచ్చాం. ఫస్టాఫ్ నుంచే రణబాలి బ్లాక్ బస్టర్ అనే రివ్యూ మీ దగ్గర నుంచి రావడం సంతోషంగా ఉంది. ఈ సినిమాలో ఉన్న ఎన్నో లేయర్స్, మంచి ఉద్దేశం, చారిత్రక విషయాలు, కమర్షియల్ ఎలిమెంట్స్ అన్నీ ఆడియెన్స్ అర్థం చేసుకుని రీల్స్ చేస్తున్నారు. మా మూవీ స్టోరీలోని ప్రతి డీటెయిల్ ఆడియెన్స్ కు అర్థం కావడం హ్యాపీగా ఉంది. మా మూవీలో కొన్ని హార్డ్ హిట్టింగ్ సీన్స్ ఉన్నాయి, వాటిని మనం తీసుకోవాలి, ఈ కథకు కొంత రన్ టైమ్ ఉంటుంది. మా సినిమాను ఇంకా చూడని వారు చూడాలని కోరుకుంటున్నా. అన్నారు.

హీరోయిన్ రశ్మిక మాట్లాడుతూ – నేను నటించిన సినిమాలను కూడా ఒక ప్రేక్షకురాలిగా చూస్తుంటాను. రణబాలి సినిమాను విజయ్, ఫ్యామిలీ మెంబర్స్ తో కలిసి నిన్న సాయంత్రం చూశాను. ఈ సినిమా బ్రిటీష్ పాలన, మన ఫ్రీడమ్ స్ట్రగుల్ ఎలిమెంట్స్ తో చేయలేదు. ఈ సినిమా కథ ఆకలి, జీవనపోరాటం, సంఘర్షణ, ప్రేమ వంటి అంశాలతో తెరకెక్కింది. తన వారి కోసం నిలబడిన ఒక గొప్ప వ్యక్తి కథతో తెరకెక్కింది. మనం జీవితంలో ఏదైనా సంపాదించాలంటే, సాధించాలంటే పోరాడాలి. అదే రణబాలి. మన కోసం మనం పోరాడాలి అనే స్ఫూర్తిని ఈ సినిమా కలిగిస్తుంది. నాకు ఈ సినిమా చాలా బాగా నచ్చింది. జయమ్మ, రణబాలి పాత్రలను మలచిన తీరు ఆకట్టుకుంది. అదంతా మా దర్శకుడి క్రెడిట్. నేను సీన్ యాక్ట్ చేసేప్పుడు మానిటర్ లో ఔట్ పుట్ చూడను, ఈ సినిమా మన వాళ్లకు చూపించడం చాలా ముఖ్యమని భావించి చేశాం. టీజర్, ట్రైలర్ చూసిన తర్వాత కూడా మీకు మా మూవీ చూస్తున్నప్పుడు ఎన్నో లేయర్స్ కనిపిస్తాయి. ఈ చిత్రాన్ని దర్శకుడు రాహుల్ ఒక ప్యాకేజ్ లా చేశాడు. కొన్ని ఎపిసోడ్స్ గురించి అందరూ గొప్పగా మాట్లాడుతున్నారు. నా ఫిల్మోగ్రఫీ, తెలుగు సినిమా ఫిల్మోగ్రఫీలో రణబాలి ఒక ముఖ్యమైన చిత్రంగా మిగిలిపోతుంది. రేపు విజయవాడ, అనంతపురం, శింగనమల, గుంటూరు, వైజాగ్..ఇలా అన్నిప్రాంతాలకు వెళ్లి మన ఆడియెన్స్ ను కలుస్తాను. రశ్మిక కూడా మన సినిమాను సెలబ్రేట్ చేసుకోవాలని చెబుతోంది. డైరెక్టర్ విక్రమ్ కుమార్ గారితో ఒక క్యూట్ రోమ్ కామ్ మూవీ చేస్తున్నాను. విక్రమ్ గారు అలాంటి స్క్రిప్ట్ తీసుకొచ్చారు కాబట్టి చేయగలుగుతున్నా. ఇప్పుడు నేను చేస్తున్న ప్రతి సినిమాను బాగా ఇష్టపడే చేస్తున్నాను. ఈ చిత్రాన్ని హిందీలోనూ తీసుకురావాలని అడుగుతున్నారు. అలాగే తమిళంలోనూ రిలీజ్ చేస్తాం. మేము టార్గెట్ చేసింది మాత్రం తెలుగులోనే. ఒక్కో హీరో తనకు నచ్చిన కథను తెరపైకి తెస్తుంటారు, అయితే కొన్ని కారణాల వల్ల సినిమా, దాని చుట్టూ ఉన్న బిజినెస్ ఒక పరుగుపందెం అవుతోంది. అన్నారు.

నటీనటులు – విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న, ఆర్నాల్డ్ వోస్లూ, తదితరులు

## కామ్రేడ్ కళ్యాణ్'మూవీని బ్లాక్‌బస్టర్ చేసిన ప్రేక్షకులందరికీ థాంక్స్: హీరో శ్రీ విష్ణు



కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్' శ్రీ విష్ణు నవ్వుల బ్లాక్‌బస్టర్ 'కామ్రేడ్ కళ్యాణ్'. జానకిరామ్ మారెళ్ల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కోన వెంకట్ సమర్పించగా, స్కంద వాహన మోషన్ పిక్చర్స్ ఎల్ఎల్‌పీ బ్యానర్‌పై వెంకట కృష్ణ కర్నాటి, సీతా కర్నాటి నిర్మించారు. మహిమా నంబియార్ కథానాయికగా నటించారు. అక్టోబర్ 9న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను అందుకుంటూ విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ సందర్భంగా చిత్ర బృందం దసరా ఫన్ డగ బ్లాక్ బస్టర్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో టీం అందరికీ మేకర్స్ షీల్డ్స్ బహూకరించారు. ఈ వేడుకలో ప్రముఖ దర్శకులు ఆర్ నారాయణ మూర్తి, హరీష్ శంకర్, విఎన్ ఆదిత్య పాల్గొన్నారు.

'దసరా ఫన్ డగ్ బ్లాక్‌బస్టర్ మీట్ లో హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ వేడుకకు విచ్చేసిన హరీష్ శంకర్ గారికి, ఆర్. నారాయణమూర్తి గారికి ధన్యవాదాలు. 'కామ్రేడ్ కళ్యాణ్'ను ఇంత పెద్ద బ్లాక్‌బస్టర్ చేసిన ప్రేక్షకులందరికీ పేరుపేరునా థాంక్స్. ఈ సినిమాలో పనిచేసిన టెక్నీషియన్లందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. కృష్ణ గారు ప్రొడ్యూసర్ కంటే నాకు చాలా మంచి ఫ్రెండ్ అయిపోయారు. మేము అన్ని విషయాలు మాట్లాడుకుంటాం. ఈ సినిమాను అద్భుతంగా ముందుకు తీసుకెళ్లినందుకు ఆయనకు ధన్యవాదాలు. కోన గారితో పనిచేయడం, ఆయన అనుభవాన్ని షేర్ చేసుకోవడం నాకు చాలా హెల్ప్ అయింది. ఆయన అన్ని కోణాల్లో ఆలోచిస్తారు కాబట్టే ఇన్ని సినిమాలు చేయగలిగారు. డైరెక్టర్ జానకితో వర్క్ చేయడం చాలా హ్యాపీగా ఉంది. భాస్కరభట్ల గారు అన్ని పాటలను ఫెంటాస్టిక్‌గా రాశారు. ఆయన చెప్పినట్టుగానే ఈ ఆడియో చాలా పెద్ద సక్సెస్ అయింది. పృథ్వీ యాక్షన్ ఎపిసోడ్‌ను చాలా అద్భుతంగా చేశారు. సుదర్శన్‌తో నా కెమిస్ట్రీ ఎప్పుడూ బాగుంటుంది. సత్య గురించి చాలా ప్రత్యేకంగా చెప్పాలి. తను లేకపోతే ఈ సినిమా లేదు. తను అద్భుతంగా చేశాడు. ఆ పాత్రకు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే నాకు ఇంకా హ్యాపీగా ఉంది. సినిమాలో నటించిన ప్రతి ఒక్కరూ చాలా బాగా చేశారు. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. నారాయణమూర్తి గారిని అవసరం వచ్చినప్పుడు తెరమీద చూపించడం మనందరి బాధ్యత. ఆయన గురించి మనందరం తెలుసుకోవాలి. అంత గొప్ప లెజెండ్ ఆయన. ఈ సినిమా ప్రీమియర్ చూసిన తర్వాత ఫస్ట్ రివ్యూ ఇచ్చింది హరీష్ శంకర్ గారు. ఈ సినిమా గ్యారెంటీగా వర్కవుట్ అవుతుందని చెప్పారు. ఆయన నమ్మకం నిజమైంది. బాలునందు నా కోసం రాసినట్టుగా రాస్తారు. వాళ్ల కామెడీ టైమింగ్‌తో తెలుగు ఇండస్ట్రీ మనస్ఫూర్తిగా కలకలలాడాలని కోరుకుంటున్నాను. అందరికీ థాంక్యూ.

హరీష్ శంకర్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఆర్. నారాయణమూర్తి గారు అంతసేపు మాట్లాడారంటే, అది 'కామ్రేడ్ కళ్యాణ్' సినిమా ఇచ్చిన ప్రేమ. ఈ సినిమాను ఆయన దీవించడం యూనిట్ అదృష్టం. తెలుగు సినిమా పరిశ్రమలో ఆయన స్థానం సుస్థిరం. కోన గారు ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. ఆ వివరాల్లోకి వెళ్లడం నాకు ఇష్టం లేదు. ఈ సినిమాను తన భుజాల మీద వేసుకొని ముందుకు తీసుకెళ్లారు. కృష్ణ గారు ఫస్ట్ సినిమాతోనే నిర్మాతగా సూపర్ సక్సెస్ కొట్టారు. ఈ సక్సెస్‌లో భాగమైనందుకు చాలా ఆనందంగా ఉంది. విప్లవాన్ని, వినోదాన్ని బ్యాలెన్స్ చేస్తూ సినిమా చేయడం మామూలు విషయం కాదు. రైటింగ్, డైరెక్షన్ అద్భుతంగా ఉన్నాయి. శ్రీ విష్ణు గారి స్పీడ్‌ను ఆడియన్స్ ఫోన్ చేసుకున్నారు. ఆయన మాట్లాడితే చాలు థియేటర్ బ్లాస్ట్ అవుతుంది. డిస్ట్రిబ్యూటర్స్‌ను, ఎగ్జిబిటర్స్‌ను కాపాడే హీరో. విజయ్ బుల్గానిన్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. టెక్నికల్ టీమ్ అంతా అద్భుతంగా పనిచేశారు. ఈ సినిమా అన్‌లిమిటెడ్ డబ్బు సంపాదించాలని, మళ్లీ ఆ డబ్బును సినిమాలకు ఖర్చు చేయాలని కోరుకుంటున్నాను. కోన గారు కంటిన్యూగా సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను.

కోన వెంకట్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మీరందరూ మా కామ్రేడ్స్. మన జీవితంలో ప్రతి దశలో తోడుండేవాళ్లను కామ్రేడ్స్ అంటాం. ఈ సినిమాకు పనిచేసినవాళ్లందరూ కామ్రేడ్సే. 'ఒరియా పిల్ల' సాంగ్ ఒడిశాలో కూడా వైరల్ అయిపోయింది. రేపు ఒడిశాలో ఒక స్పెషల్ షో వేస్తున్నాం. మేము ఒక నలుగురం కలిసి ఈ సినిమాను మొదలుపెట్టాం. ఈరోజు 50 లక్షల మందికి పైగా ఈ సినిమా చేరువైంది. .'కామ్రేడ్ కళ్యాణ్' థియేటర్స్ విజిట్ చేస్తున్నప్పుడు అన్నీ హౌస్‌ఫుల్‌గా ఉన్నాయి. అప్పుడు ఈ సినిమాకు వచ్చిన గౌరవం, ఆదరణకు కారణం 100 శాతం తెలుగు ఆడియన్స్ అని అనిపించింది. మా డైరెక్టర్ జానకి నాకు పాలాభిషేకం చేశారు. కానీ మనం పాలాభిషేకం చేయాల్సింది ప్రేక్షకులకు. కృష్ణ గారికి సినిమాలంటే చాలా ఫ్యాషన్. ఇండస్ట్రీ మీద ఎంతో ఆసక్తి ఉన్న ప్రొడ్యూసర్‌గా ఎదుగుతారు.అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ సినిమా ఆకట్టుకుంది. దీనికి కారణం ఏకైక వ్యక్తి మా శ్రీ విష్ణు. తనకంటూ ఒక సిగ్నేచర్ స్టైల్ ఉంది. ఈ సినిమా పూర్తయిన తర్వాత కూడా తన భుజాన వేసుకొని ఈ సినిమాను ప్రమోట్ చేశారు. తను ఒక బాధ్యతగా తీసుకున్నాడు. ఇలాంటి హీరోలు ఉన్నంతసేపు పరిశ్రమ ఎప్పుడూ కళకళలాడుతూనే ఉంటుంది. అలాగే సత్య, వెన్నెల కిషోర్, సుదర్శన్ అందరూ అద్భుతంగా చేశారు. సినిమాకు ఇంత అద్భుతమైన విజయాన్ని అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు.

ఆర్. నారాయణమూర్తి మాట్లాడుతూ.. ఈ సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులందరికీ వందనాలు. శ్రీ విష్ణు గారు నిర్మాతలకు కావాల్సిన గొప్ప యాక్టర్. రవితేజ గారి వారసుడు, అప్‌కమింగ్ రవితేజ అని చెప్పవచ్చు. తన టాలెంట్‌ను ఉపయోగించి నిర్మాతలకు ఉపయోగపడుతున్న శ్రీ విష్ణు గారికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా ఒక విషయం చెప్పాలి. పూరి జగన్నాథ్ గారు 'దేశముదురు' సినిమాలో టైటిల్ వచ్చినప్పుడు నా బొమ్మ వేశారు. ఆ తర్వాత 'కెమెరామెన్ గంగతో రాంబాబు' చిత్రాన్ని నాకు అంకితం చేశారు. నేను ఎంతో అదృష్టవంతుడిని. ఈ సందర్భంగా పూరి జగన్నాథ్ గారికి, పవన్ కళ్యాణ్ గారికి హ్యాట్సాఫ్ చెబుతున్నాను. అలాగే సాయి ధరమ్ తేజ్ గారు 'సోలో బ్రతుకే సో బెటర్'లో నా అభిమానిగా కనిపించారు. అది నా అదృష్టం. 'కామ్రేడ్ కళ్యాణ్' సినిమాకు కోన వెంకట్ గారు నా మీద ఉన్న అభిమానంతో హీరో గారితో నా కటౌట్ పెట్టించారు. నిజంగా నాకు మామూలు ఆనందం కలగలేదు. స్క్రీన్ మీద కటౌట్ చూస్తున్నప్పుడు మళ్లీ నా సినిమా రిలీజ్ అయిందా అన్నంత ఉత్సాహం వచ్చింది. ఈ సందర్భంగా శ్రీ విష్ణు గారికి, కోన వెంకట్ గారికి, దర్శక రచయితలకు, ఈ చిత్ర బృందానికి సెల్యూట్ చేస్తున్నాను. 'కామ్రేడ్ కళ్యాణ్' టైటిల్ చూస్తే సీరియస్ సినిమా అనుకుంటాం. కానీ ఇది మంచి కామెడీ సినిమా. మంచి లవ్ స్టోరీ, యాక్షన్ సినిమా కూడా. ఇది ఎవరికీ వ్యతిరేకంగా తీసిన సినిమా కాదు. పూర్తిగా వినోదాత్మక సినిమా. థియేటర్లలో ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తున్నారు. జనం థియేటర్లకు తరలిరావడం చాలా ఆనందంగా ఉంది.

బీవీఎస్ రవి మాట్లాడుతూ.. 'కామ్రేడ్ కళ్యాణ్' థియేటర్లు ఫుల్ అవుతున్నాయి. నిన్న కూడా హౌస్‌ఫుల్‌గా నడిచింది. చాలా రోజుల తర్వాత అర్థవంతమైన సినిమాను చూశాను. ఈ మధ్య అర్థంపర్థం లేని సినిమాలు వస్తున్నాయి. ఇది నేల మీద నడిచిన సినిమా. దీనికి దర్శక రచయితలకు క్రెడిట్ దక్కుతుంది. ఇది చాలా ఆహ్లాదకరమైన సినిమా. ప్రేక్షకులందరూ ఈ సినిమాకు కనెక్ట్ అవుతున్నారు. శ్రీ విష్ణు గారు నిజంగా కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్. కచ్చితంగా ఈ సినిమా చూడని వాళ్లు చూడండి. మీరు చాలా ఆస్వాదిస్తారు. అలాగే ఈ సినిమాలో అద్భుతమైన సందేశం కూడా చెప్పారు. అది మీరందరూ చూడాలి. కోన వెంకట్ గారు మాకు స్ఫూర్తి.

వి.ఎన్. ఆదిత్య మాట్లాడుతూ.. ఈ సినిమాకు తెలుగు ప్రేక్షకులు చాలా మంచి విజయాన్ని అందించారు. ఇది చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉండే సినిమా. శ్రీ విష్ణు గారిని అందరూ ప్రేమిస్తారు. కోన వెంకట్ గారి జర్నీ నాకు చాలా ఇన్‌స్పిరేషన్. ఆయన చిన్న, పెద్ద సినిమాలు అన్ని చేస్తుంటారు. డైరెక్టర్ జానకిరామ్ తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకున్నారు. ఈ సినిమాకు ప్రేక్షకులు మరింత పెద్ద విజయాన్ని అందించాలని కోరుకుంటున్నాను.

ప్రొడ్యూసర్ వెంకట కృష్ణ మాట్లాడుతూ.. సినిమాకు చాలా అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఈ వేడుకకు వచ్చిన హరీష్ శంకర్ గారికి, ఆర్. నారాయణమూర్తి గారికి ధన్యవాదాలు. మేము పడిన కష్టానికి ప్రేక్షకులు చాలా మంచి ఫలితాన్ని ఇచ్చారు. థియేటర్ విజిట్ చేస్తున్నప్పుడు వాళ్లు ఇచ్చిన రెస్పాన్స్ చూస్తుంటే ఈ జీవితానికి ఇది చాలు అనిపించింది. అదంతా మాకు ఒక బ్లెస్సింగ్‌లా అనిపించింది. 'కామ్రేడ్ కళ్యాణ్' జనజీవన స్రవంతిలో కలిశాడు. రెండో వారంలో కూడా జనజీవన స్రవంతిలో ఉన్నాడు. జనాలు మాకు రూ. 30 కోట్ల రివార్డు ఇచ్చారు. ఈ సినిమాకు పనిచేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ప్రతి ఒక్కరూ ఈ సినిమాకు మనసుపెట్టి పనిచేశారు. విష్ణు గారు సినిమాకు చాలా సపోర్ట్ చేశారు. ప్రమోషన్స్‌లో కూడా చాలా తిరిగారు. ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ విజయానికి కారణం ఆయనే. ఈ విజయం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు.

డైరెక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ.. ఫస్ట్ వచ్చిన హిట్ ఎప్పటికీ గుర్తుండిపోతుంది. అలాగే ఈ 'కామ్రేడ్ కళ్యాణ్' సినిమా కూడా నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

# బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా పడతం లోకేష్



హైద్రాబాద్ అక్టోబర్ 17;బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా పడతం లోకేష్ నియమియులైనారు

గత 15 సంవత్సరాలుగా బోడుప్పల్ ప్రాంత ప్రజలతో విడదీయలేని అనుబంధాన్ని ఏర్పరచుకుంటూ, వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ అండగా నిలుస్తూ, తనదైన సేవా ప్రయాణంతో ప్రజల హృదయాల్లో లోకేష్ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ తనకు ఈ పదవిని ఇచ్చినముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేశేష్ కుమార్ గౌడ్,మేడ్చెల్ జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్,అందుకు సహకరించిన బోదుప్పల్ మాజీ మునిసిపల్ చెర్మెన్ అజయ్ కుమార్ యాదవ్,అలాగే పార్టీ సీనియర్ నేతలకు పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.ప్రజాసేవలో లో మరింత విస్తృతంగా సేవలందించాలని ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తూ ఇలాంటి పదవులు మరెన్నో రావాలని ఆకాంక్షిద్దాం

# దసరా పండుగ వేళ ప్రయాణికుల ఆక్రోశం: విచ్చలవిడిగా పెరిగిన చార్జీలు

## (హెచ్.ప్రతాప్)

విజయదశమి (దసరా) అంటే ప్రతి తెలుగు కుటుంబానికి ఎంతో విశిష్టమైన పండుగ. ఉద్యోగాలు, వ్యాపారాలు, చదువుల కోసం హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ వంటి మహానగరాల్లో నివసించే కోట్లాది మంది ప్రజలు ఏడాదంతా నిరీక్షించి పండుగ సమయంలో తమ సొంతూళ్లకు పయనమవుతారు. అయితే, ప్రతి ఏటా దసరా వేళ ప్రయాణికులకు సంతోషం కంటే స్వగ్రామం చేరుకోవడమే ఒక పెద్ద యుద్ధంలా మారుతోంది. ఈ రద్దీని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు సాగిస్తున్న అనియంత్రిత ఛార్జీల దోపిడీ, ఆర్టీసీ స్పెషల్ సర్వీసుల భారం మరియు ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.

సాధారణ రోజుల్లో ఒక మార్గానికి రూ. 600 నుండి రూ. 800 వరకు ఉండే బస్సు టికెట్ ధర, పండుగ రద్దీ రోజుల్లో రూ. 2,000 నుండి రూ. 3,500 వరకు పెంచేస్తున్నారు. కొన్ని డిమాండ్ ఉన్న మార్గాల్లో నాన్-ఏసీ, ఏసీ స్లీపర్ బస్సు ఛార్జీలు విమాన టికెట్ల ధరలను తలపిస్తున్నాయి. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లలతో కలిసి ఊరెళ్లాలంటే కొన్ని వేల రూపాయలు కేవలం ప్రయాణానికే తగలేయాల్సి వస్తోంది. మరోవైపు ఆర్టీసీ నడిపే ప్రత్యేక బస్సుల్లో కూడా 50 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేస్తుండటంతో ప్రయాణికులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది.

పండుగ రోజుల్లో ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ వెబ్‌సైట్లలో సైతం క్షణాల్లో ధరలు ఆకాశాన్నంటడం ప్రయాణికుల జేబులకు చిల్లులు పొడుస్తోంది. ఛార్జీల బాదుడు మాత్రమే కాకుండా, ప్రయాణ సమయాల్లో పౌరులు ఎదుర్కొనే కష్టాలు వర్ణనాతీతం. ప్రధాన బస్ స్టాండ్లు మరియు రైల్వే స్టేషన్ల వద్ద సరైన క్యూ పద్ధతులు, ప్రయాణికులకు అవసరమైన కనీస సదుపాయాలు లేకపోవడంతో తీవ్రమైన రద్దీతో జనం ఊపిరాడక ఇబ్బందులు పడుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులతో ప్రయాణించే కుటుంబాలకు తాగడానికి నీరు, కూర్చోవడానికి సీట్లు దొరకక పడే వేదన వర్ణించనలవి కానిది.

జాతీయ రహదారులపై ఉన్న టోల్ ప్లాజాల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో కొన్ని గంటల ప్రయాణం కాస్తా రోజంతా సాగుతోంది. సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రైవేట్ బస్సులు మార్గమధ్యంలో దిగే ప్రయాణికులను ఎక్కించుకోవడానికి నిరాకరించడం లేదా వారి వద్ద నుంచి కూడా పూర్తి స్థాయి ఛార్జీలను వసూలు చేయడం మరో దారుణం. పండుగలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి కానీ ఆర్థిక భారాన్ని, మానసిక నరకాన్ని నింపకూడదు. రవాణా శాఖాధికారులు ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడీపై ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి, అధిక ఛార్జీలు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఆర్టీసీ కూడా ఉచిత లేదా సాధారణ ఛార్జీలతోనే అదనపు బస్సులను నడిపి, పండుగ పూట సామాన్యుడి ప్రయాణాన్ని సురక్షితంగా, సులభంగా మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉంది.

# శ్రీ లలితా సహస్రనామ పంచ దశాక్షరీ మంత్రం తో మనోశాంతి, సర్వపాప క్షయం





మణికొండ అక్టోబర్ 17:అందె రేణుక లక్ష్మణ్ రావుఆధ్వర్యంలోమణికొండలో ఘనంగా శ్రీ లలితా సహస్రనామ పంచ దశాక్షరీ మంత్రం జపాపం జరిగింది. జగన్మాత మహా త్రిపుర సుందరి దివ్య స్వరూపాన్ని వర్ణించే అత్యంత శక్తివంతమైన స్తోత్రం, విశిష్టమైన ఇట్టి స్తోత్రం నిత్య పారాయణం ద్వారా మనోశాంతి, ఆయురారోగ్యాలు, సర్వపాప క్షయం, ఇష్టార్థ సిద్ధి కలుగుతాయని అందే లక్ష్మణ్ రావు తెలిపారు.హిందూ సంస్కృతి ప్రకారం లోకకల్యాణం కోసం దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసుడితో తొమ్మిది రోజులు యుద్ధం చేసి సంహరించి నందుకు గుర్తుగా దేవీ శరన్నవరాత్రులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ. ఇట్టి ఉత్సవాలను గత మూడు దశాబ్దాలుగా జరుపు కుంటాన్నామని, యదాతతంగా ప్రస్తుత సంవత్సరం కూడా పూజలో భాగంగా శనివారం రోజున లలితా సహస్రనామ పారాయణం తదనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదములతో పాటు ఇతోచిత అతిథి మర్యాదలు చేసినట్టు అందె రేణుక లక్ష్మణ్ రావు తెలిపారు.

# మంత్రి జి వివేక్ వెంకటస్వామిని కలిసి అభినందనలు తెలిపిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బి నరేష్ ముదిరాజ్



హైద్రాబాద్ అక్టోబర్ 17:తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి జి వివేక్ వెంకటస్వామి ని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి నరేష్ ముదిరాజ్ శనివారం ఆయన నివాసంలో మర్యాదపు కలిసి దసరా శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా నరేష్ ముదిరాజ్ వివేక్ వెంకటస్వామికి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి

### బి జె వై ఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండె డిమాండ్

### గన్ పార్క్ వద్ద బీజేవైఎం భారీ నిరసన



హైద్రాబాద్ అక్టోబర్ 17):యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గన్ పార్క్ వద్ద బీజేవైఎం భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కాశర్యక్రమానికి

పెద్ద ఎత్తున బీజేవైఎం నేతలు,కార్యకర్తలు హాజరైన్నారు. ఈ సందర్భంగా గణేష్ కుండెమాట్లాడుతూ

రాహుల్ గాంధీ పప్పు గాంధీ ఆయన హైద్రాబాద్ వస్తె యువత చెప్పుల దండ వేస్తారన్నారు.

రాహుల్ గాంధీ దిల్లీలో ధర్నాలు కాదు ఇక్కడికి వచ్చి మాట్లాడు..

తెలంగాణ లో ఉన్న మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించు...ద్వంద వైఖరి చేయకండి ..

ఎంఎల్సీ ఎన్నికలకు వెళ్లే ముందు మీ హామీలు గురించి చెప్పండి..

మీరు ఇచ్చిన హామీలు అమలు అయ్యేదాకా..దీజేవీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

4000 వేల నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలి .

జాబ్ క్యాలెండర్ అమలు చేయాలి .

గణేష్ కుండె డిమాండ్ చేశారు.

లేకపోతే యువత మిమ్మల్ని తరిమి కొడుతుందని హెచ్చరించారు.

హామీలు అమలు చేయకుండా ఎమ్మెల్సీ ఓట్లు ఎలా అడుగుతారని గణేష్ కుండె ప్రశ్నించారు.

# ఆళ్లగడ్డ మున్సిపల్ ఎన్నికల పై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రెస్ మీట్



ఆళ్లగడ్డ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల రెండో రోజు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు, కూటమి నాయకులు ఎంతో ఉత్సాహంగా నామినేషన్లు దాఖలు చేస్తున్నారని ప్రజలకు మంచి చేయాలనే సంకల్పంతో, ఆళ్లగడ్డ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో మేమంతా ఎన్నికల బరిలోకి దిగుతున్నామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.తాము ప్రజలను అభివృద్ధి చేసి చూపించామని చెప్పి ఓట్లు అడుగుతున్నామని ఆళ్లగడ్డ పట్టణంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకొని చెరువులను నింపడం నుంచి, రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాల కల్పన వరకు ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తున్నామని, ఈ అభివృద్ధిని ప్రజలు తమ కళ్ల ముందే చూస్తున్నారని అఖిలప్రియ తెలిపారు.వైఎస్సార్‌సీపీ నాయకులకు కూడా నేను ఒక విషయం చెప్పదలుచుకున్నామని, వారు కూడా ఎన్నికల్లో పోటీ చేయాలి, ప్రజల మధ్యకు రావాలి, వారి అభిప్రాయాలను ప్రజలకు తెలియజేయాలని ప్రజాస్వామ్యంలో పోటీ ఉండాలని ,ఆళ్లగడ్డలో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగేలా ఎన్నికల సంఘం, అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని పార్టీలు ఎన్నికల నియమాలను గౌరవిస్తూ సహకరించాలని తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులంతా ఐక్యంగా ముందుకు సాగుతున్నామని కార్యకర్తలందరం కలిసి ఆళ్లగడ్డ అభివృద్ధి కోసం పనిచేస్తామని,గతంలో కష్టపడి పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యతనిస్తూ అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తున్నామని,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోంది. ఆళ్లగడ్డలో కూడా రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని మా అభ్యర్థులు ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో విజయం సాధిస్తారనే పూర్తి నమ్మకం మాకు ఉందని ప్రజలు అభివృద్ధిని గమనించి, తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి. ఆళ్లగడ్డను మరింత అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేయడం జరిగింది.

# మిథున్ రెడ్డి కాన్వాయ్‌లో రౌడీషీటర్లు ఉన్నారు: పుంగనూరు ఘటనపై డీఐజీ సంచలన వ్యాఖ్యలు

పుంగనూరు,,అక్టోబరు 17 స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల తొలిరోజే పుంగనూరులో చెలరేగిన హింసకు సంబంధించి కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కీలక విషయాలు వెల్లడించారు. రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి కాన్వాయ్‌లోని వాహనాల్లో పలువురు రౌడీషీటర్లు ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.పుంగనూరు, రాయచోటిలో మీడియాతో మాట్లాడిన డీఐజీ, ఘటన వివరాలను తెలిపారు. "ఉదయం 9 గంటలకు ఎంపీ కాన్వాయ్ వచ్చింది. టీడీపీ కార్యకర్తలు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసుల హెచ్చరికలను సైతం పట్టించుకోకుండా నామినేషన్ కేంద్రం గేట్లను ఢీకొట్టి బలవంతంగా లోపలికి ప్రవేశించారు. ఈ క్రమంలోనే రాళ్ల దాడి, ఘర్షణలు జరిగాయి" అని వివరించారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు డీఎస్పీ ప్రసాద్ గాలిలోకి మూడు రౌండ్లు కాల్పులు జరపాల్సి వచ్చిందని పేర్కొన్నారు.కాన్వాయ్‌లోని వాహనాల్లో ఉన్న కె. సాయికుమార్ రెడ్డి, కె. జస్వంత్, షేక్ ఇస్మాయిల్, పుట్ట వంశీకృష్ణ వంటి రౌడీషీటర్లు మారణాయుధాలతో దాడి చేశారని డీఐజీ తెలిపారు. రాళ్లదాడి, ఘర్షణలు జరగడంతో పోలీసులు ప్రయత్నించినా పరిస్థితి అదుపులోకి రాలేదు. దీంతో డీఎస్పీ ప్రసాద్ గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు చేశారు. ఎస్పీ ధీరజ్ మిథున్ రెడ్డిని వాహనంలో ఎక్కించుకుని సురక్షితంగా పుంగనూరు పట్టణం దాటించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో కారు ఢీకొట్టడంతో కిందపడి గాయపడిన సొహైల్ బాషా, మధు రాయల్, పెద్ద మోహన్ నాయుడు, డీఎస్పీ ప్రసాద్ తదితరుల ఫిర్యాదుతో మూడు కేసులు నమోదు చేశామని తెలిపారు. మొత్తం 13 మంది తెదేపా కార్యకర్తలు గాయపడ్డారని వెల్లడించారు.

# వైసీపీలో కలకలం.. పోటీకి చైర్‌పర్సన్ అభ్యర్థి నిరాకరణ

కొవ్వూరు,అక్టోబరు 17 స్థానిక సంస్థల ఎన్నికల వేళ తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిని ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఆమె పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడం పార్టీ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. ఈ పరిణామంతో స్థానిక నాయకత్వం ఒక్కసారిగా గందరగోళంలో పడింది.కొవ్వూరు మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా మన్నె పద్మ పేరును వైసీపీ అధిష్ఠానం గురువారం రాత్రి ఖరారు చేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం మాజీ మంత్రి వేణుగోపాల కృష్ణ, మాజీ ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, తలారి వెంకట్రావు తదితర సీనియర్ నేతలు ఆమెను కలిసేందుకు వెళ్లారు. ఆమె తండ్రి, మాజీ ఎమ్మెల్సీ కొడాలి శివరామకృష్ణ నివాసంలో ఈ భేటీ జరిగింది.అయితే, ఈ సమావేశంలో మన్నె పద్మ తాను ఎన్నికల్లో పోటీ చేయలేనంటూ విముఖత వ్యక్తం చేశారు. సీనియర్ నాయకులు ఎంతగా నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ఆమె తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. దీంతో చేసేదేమీ లేక నేతలు అక్కడి నుంచి వెనుదిరిగి, ఈ విషయాన్ని పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.మన్నె పద్మ తండ్రి కొడాలి శివరామకృష్ణ గతంలో ఐదుసార్లు కొవ్వూరు మున్సిపల్ చైర్మన్‌గా పనిచేశారు. రాజకీయంగా బలమైన నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన అభ్యర్థి పోటీకి నిరాకరించడం, ఇతర వార్డుల్లో పోటీకి సిద్ధమవుతున్న అభ్యర్థులను కూడా పునరాలోచనలో పడేస్తోంది. ఈ అనూహ్య పరిణామంతో కొవ్వూరు వైసీపీ శ్రేణుల్లో అయోమయ పరిస్థితి నెలకొంది.

# పోడు భూముల్లో కందకాలు తవ్వడం వెంటనే ఆపాలి!

## ఆదివాసీల పోడు భూములపై అటవీ శాఖ అధికారుల చర్యలు నిలిపివేయాలి

## సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 17 ఏటూరు నాగారం** ఏటూరునాగారం: ఆదివాసీ గిరిజనులు గత 25 సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న భూముల్లో అటవీ శాఖ అధికారులు పెద్దపెద్ద లోతైన కందకాలు తవ్వడాన్ని వెంటనే నిలిపివేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోపే ఎండి దావూద్ సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య






కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆదివాసీ గూడెం ప్రజలు సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో అటవీ శాఖ అధికారులు కందకాలు తవ్వడం వల్ల గిరిజనుల జీవనోపాధికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల జీవనాధారమైన పోడు భూముల్లో ఇలాంటి చర్యలు చేపట్టడం సరికాదని పేర్కొన్నారు.కొత్త పోడు కొట్టేది లేదు.. పాత పోడు వదిలేది లేదు" అనే నినాదంతో ఆదివాసీలు తమ హక్కుల కోసం పోరాడుతున్నారని తెలిపారు. గతంలో పోడు భూములకు పట్టాలు అందించేందుకు సర్వే కూడా నిర్వహించారని గుర్తుచేశారు. ఒకవైపు పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని ఆదివాసీలు ప్రభుత్వాన్ని కోరుతుంటే, మరోవైపు అదే భూముల్లో కందకాలు తవ్వడం ఏమిటని ప్రశ్నించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పోడు భూముల సమస్యను పరిష్కరించాలని, అర్హులైన ఆదివాసీలకు హక్కు పత్రాలు అందించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. అటవీ శాఖ అధికారులు పోడు భూముల విషయంలో చేపడుతున్న చర్యలను తక్షణమే నిలిపివేసి, ఆదివాసీల హక్కులను గౌరవించాలని కోరారు.పోడు భూముల్లో కందకాలు తవ్వడాన్ని నిలిపివేయకపోతే మరో పోడు భూముల పోరాటానికి సిద్ధం కావాల్సి వస్తుందని సీపీఎం నాయకులు హెచ్చరించారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం సీపీఎం పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బి. రెడ్డి సాంబశివ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, టి.వెంకటరెడ్డి. రాజేందర్. తోలం కృష్ణయ్య. ప్రభాకర్. నగేష్. చిరంజీవి. లాజర్. రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛత కార్యక్రమం

## పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలి: ఎస్సై మొహీనుద్దీన్

**మెదక్ జిల్లాకొల్చారం మండలం అక్టోబర్ 17 (ప్రజాబలం) ప్రతినిధి:**మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మహమ్మద్ మొహీనుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచేందుకు సిబ్బంది కృషి చేయాలని సూచించారు. పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని సాధించగలమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వాలని కొల్చారం ఎస్సై పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు



# తుగ్గలిలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం

## వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు అట్లా గోపాల్ రెడ్డి

తుగ్గలి మండల కేంద్రమైన తుగ్గలిలోని మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి నివాస గృహంలో ఆదివారం రోజున ఉదయం 9:30 గంటలకు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్సిపి తుగ్గలి మండల అధ్యక్షుడు అట్లా గోపాల్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన తుగ్గలి లో ఆదివారం నిర్వహించు సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి హాజరవుతున్నట్లు ఆయన తెలియజేశారు.రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.కావున తుగ్గలి మండలంలోని వైఎస్ఆర్సీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అందరూ సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు అట్లా గోపాల్ రెడ్డి తెలియజేశారు.



# శ్రీ జయదుర్గా మైసమ్మ దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాలు 7వ రోజు మహాలక్ష్మీ రూపంలో దర్శనం రేపు చండీ హోమం





**శేర్లింగంపల్లి(,అక్టోబర్ 17 ప్రజాబలం ప్రతినిధి నరేష్ కుమార్** శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధి లోని హైదర్‌నగర్‌లోని శ్రీ శ్రీ శ్రీ జయదుర్గా మైసమ్మ (స్వయంభువు) దేవస్థానంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్స వాలు వైభవంగా కొనసాగు తున్నాయి. శనివారం 7వ రోజు శ్రీ మహా లక్ష్మీ దేవి అలంకారం:మహోత్సవాలలో భాగంగా 7వ రోజున అమ్మవారు శ్రీ మహాలక్ష్మీ దేవి స్వరూపం లో భక్తులకు దర్శనమిచ్చారు. గులాబీ రంగు పట్టుచీర, సర్వాభరణ భూషితం గా, పద్మంపై ఆసీనురాలై,అభయ హస్తం తో భక్తులను ఆశీర్వదిస్తూ,చుట్టూ నాణే లు,కరెన్సీ కట్టలతో ధనలక్ష్మీ స్వరూపం గా అలం కరించిన తీరు భక్తులను విశే షంగాఆకట్టు కుంది.ఐశ్వర్యం,సౌభాగ్యాలకు ప్రతీక అయిన ఈ అలంకార దర్శనం తో భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపో యారు.రేపు (అక్టోబర్ 18, 2026) వైభ వంగా చండీ హోమం: ప్రతినిత్యం జరు గుతున్న ఉత్సవాలలో ప్రధాన ఘట్టమైన శ్రీ చండీ హోమం రేపు అనగా అక్టోబర్ 18, 2026, ఆదివారం నాడు దేవస్థానంలో అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం పూర్ణాహుతి వరకు ఆలయ ఋత్వికులు నవీన్ స్వామి,చందు స్వామి,ఋత్వికులు అజయ్ స్వామి,వినయ్ స్వామి,శ్రీకాంత్ స్వామి బృందంచే వేదమంత్రోచ్చారణల నడుమ, శాస్త్రోక్తంగా చండీ హోమం జరుపబడుతుంది. లోక కల్యాణం,భక్తుల సకల దోష నివారణ,సుఖ సంతోషాలు,ఆయు రారోగ్యాలు,అ ష్టైశ్వర్యాల కోసం ఈ హోమం నిర్వహి స్తున్నారు. చండీ హోమంలో పాల్గొనడం వల్ల సకల కష్టాలు తొలగి అమ్మవారి విశేష అనుగ్రహం కలుగుతుందని శాస్త్ర వచనం.హోమంలో పాల్గొనదలచిన భక్తులు దేవస్థానంలో ముందుగా తమ గోత్రనామాలతో సంకల్పం చేయించుకోవచ్చు. అనంతరం భక్తులకు తీర్థప్ర సాద వితరణ ఉంటుంది.కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రేపటి చండీ హోమంలో పాల్గొని, అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని దేవస్థాన కార్యనిర్వ హణాధికారి సతీష్ బాబు. పాలకుర్తి కోరారు.

# చందానగర్‌లో కట్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్



**చందానగర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్) అక్టోబర్ 17** చందానగర్‌లో శ్రీ దేవి శరన్నవ రాత్రి--దసరా ఉత్సవాలను పుర స్కరించుకుని, కట్ల శేఖర్ రెడ్డి ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్ర మం భక్తిశ్రద్ధలతో నిర్వహించా రు.శ్రీ కట్ల శేఖర్ రెడ్డి ఆహ్వానం మేరకు యలమంచి ఉదయ్ కిరణ్, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థా పకు లు ఛైర్మన్,ఈ కార్య క్రమానికి హాజ రయ్యారు.ఈ సందర్భంగా జగన్మాత శ్రీ దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతి సమర్పించి,తీర్థప్రసాదాలు స్వీక రించారు.అనంతరం అన్నదాన కార్యక్ర మంలో పాల్గొన్నారు.ఆధ్యాత్మికతతో పాటు సేవాభా వాన్ని చాటిచెప్పే అన్నదాన కార్యక్రమం సమా జంలో మాన వత్వం, పరస్పర సహకా రం, దాతృత్వ స్ఫూర్తిని మరింత బలో పేతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు యలమంచి ఉదయ్ కిరణ్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వీరేంద్ర గౌడ్,రవీందర్ రెడ్డి,రాంచందర్ గౌడ్,రవికుమార్,మధు, నర్సింగ్, శరత్, కామినేని వాసు,రాధా కృష్ణ,వంశీ, ప్రవీణ్, సతీష్ తదితరులతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు,మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.జగన్మాత శ్రీ దుర్గాదేవి దివ్య ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, శాంతి, సమృద్ధి వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము.

# రైతులకు నిరంతర విద్యుత్ అందించాలి

## ఈ నెల 23న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి - బూరుగుపల్లి పరమేష్

వేములవాడ రూరల్ అక్టోబర్ -16 రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ ఈ నెల 23న నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ శనివారం పిలుపునిచ్చారు. మండల బీజేపీ కార్యాలయానికి జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, సాగునీటి కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కలెక్టరేట్ ముట్టడిలో రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.



అనంతరం జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శిగా నియమితులైన జంకె మధు, కార్యవర్గ సభ్యుడు నల్ల వెంకటరెడ్డిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జియాగూడ సాయన్న జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వి నర్సింగ్ రావు



జియాగూడ శివ బాగ్ కాలనీలో సాయన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రజా ఏక్తా పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నర్సింగ్ రావు ఉల్కుందాకర్, వి శివకుమార్, ఎం నాగరాజు, కే రజనీకాంత్, రాము కుటుంబ సభ్యులతో కలిసి జన్మదిన వేడుకలు ఘనంగాజరుపుకున్నారు

# ఏటూరు నాగారం మండలంలో భూమి రీ సర్వేలో పాల్గొన్న ఎమ్మార్వో జగదీష్



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 17 ఏటూరునాగారం** శనివారం ఏటూరునాగారం మండల పరిధిలోని చిర్రగూడెం రెవెన్యూ గ్రామ శివారులో నిర్వహిస్తున్న భూమి రీ సర్వే కార్యక్రమంను ఏటూర్ నాగారం తాసిల్దార్ జగదీష్ పరిశీలించడం జరిగినది, ఇట్టి సందర్భంగా సంబంధిత రైతులతో మాట్లాడుతూ సర్వే చేస్తున్నప్పుడు చుట్టుప్రక్కల రైతులను ఉండే ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవచ్చు అని , రైతుల వారిగా వారి వారి హద్దులను సరిగా సర్వేయర్లకు చూపించి సర్వేకు సహకరించగలరని తెలిపినారు,

ఇట్టి రీ సర్వే ద్వారా రైతుల భూ సమస్యలు తీరతాయని, భూముల హద్దు వివాదాలు తలెత్తవని తెలిపినారు,సర్వే చేస్తున్న సర్వేయర్లకు తగు సలహాలు సూచనలు చేసినారు, ఇట్టి కార్యక్రమంలో భూములకు సంబంధించిన డిప్యూటీ తాసిల్దార్రాహుల్ చంద్ర వర్మ చిక్కుల కిరణ్ కుమార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ , కె ధనలక్ష్మి . సత్యనారాయణ సర్వేయర్, లు నరేష్,. గంగరాజు మరియు లైసెన్సుడ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

# లలితా సహస్రనామ పారాయణం








**గండిపేట మండలం ప్రజాబలం ప్రతినిధి 17 అక్టోబర్ 2026**శ్రీ లలితా సహస్రనామ పంచ దశాక్షరీ మంత్రం: జగన్మాత మహా త్రిపుర సుందరి దివ్య స్వరూపాన్ని వర్ణించే అత్యంత శక్తివంతమైన స్తోత్రం, విశిష్టమైన ఇట్టి స్తోత్రం నిత్య పారాయణం ద్వారా మనోశాంతి, ఆయురారోగ్యాలు, సర్వపాప క్షయం, ఇష్టార్థ సిద్ధి కలుగుతాయని శాస్త్ర వచనం. హిందూ సంస్కృతి ప్రకారం లోకకల్యాణం కోసం దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసుడితో తొమ్మిది రోజులు యుద్ధం చేసి సంహరించి నందుకు గుర్తుగా దేవీ శరన్నవరాత్రులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ. ఇట్టి ఉత్సవాలను గత మూడు దశాబ్దాలుగా జరుపు కుంటాన్నామని, యదాతతంగా ప్రస్తుత సంవత్సరం కూడా పూజలో భాగంగా శనివారం రోజున లలితా సహస్రనామ పారాయణం తదనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదములతో పాటు ఇతోచిత అతిథి మర్యాదలు చేసినట్టు అందె రేణుక లక్ష్మణ్ రావు తెలిపారు.

# రామప్ప దేవాలయాన్ని సందర్శించిన సినీ నటుడు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 17** పాలంపేట వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన రామప్ప దేవాలయంను సందర్శించిన గురురాజ్ మానేపల్లి వారి ఫ్యామిలీ . పెళ్లిచూపులు,మహర్షి, నిన్ను కోరి, గద్దలకొండ గణేష్, చెక్, ఆనంద్ లాంటి ఎన్నో సినిమా ల్లో నటించారు. ఈ సందర్బంగా ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం రామప్ప దేవాలయం చరిత్ర ను శిల్పకళా వైభవాన్ని టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ వారికి వివరించారు వారి వెంట ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్ టూరిస్ట్ పోలిసులు అరుణ్ కుమార్, శ్రీనివాస్ ,శ్రీకాంత్, భద్రు దశరత్ దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

# లక్ష్మీదేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

## మాణిక్ ప్రభు వీధిలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు



**జహీరాబాద్, అక్టోబర్ 17 ప్రజాబలం ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని మాణిక్ ప్రభు వీధిలో ప్రతిష్ఠించిన అమ్మవారు శనివారం లక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని వివిధ రకాల పుష్పాలు, అలంకరణలతో సుందరంగా ముస్తాబు చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తిభావంతో కళకళలాడింది. ఈ సందర్భంగా ఉదయం పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజలు నిర్వహిస్తుండటంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉత్సవాల్లో పాల్గొంటూ అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శిరీష సురేందర్ రెడ్డి, శ్రీనివాస్, పట్టణవాసులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠగా భజన పోటీలు

## తుది పోరుకు రెండు బృందాల ఎంపిక..

## నేడు ఫైనల్ పోటీలు




**జహీరాబాద్, అక్టోబర్ 17 ప్రజా బలం ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని భవాని మందిరంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న భజన పోటీలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. భక్తి గీతాలు, భజనలతో మందిర ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ నెల 12న ప్రారంభమైన పోటీల్లో మొత్తం 14 భజన బృందాలు పాల్గొనగా, ప్రతిభ కనబరిచిన ఏడు బృందాలు సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. శుక్రవారం రాత్రి ఏడు బృందాల మధ్య జరిగిన సెమీఫైనల్ పోటీలు హోరాహోరీగా సాగాయి. ఒక్కో బృందం ఆలపించిన భక్తి గీతాలు, సంగీత ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. పోటీల్లో బృందాలు తమ ప్రతిభను చాటుకుంటూ ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని నింపాయి. పోటీలు ఉత్కంఠభరితంగా సాగిన నేపథ్యంలో న్యాయనిర్ణేతలు రెండు బృందాలను ఫైనల్‌కు ఎంపిక చేశారు.



నేడు తుది పోటీలు

భజన పోటీల ఫైనల్‌ను శనివారం రాత్రి నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన గాయకులు ఉదయ భాస్కర్ రెడ్డి, ప్రముఖ గాయకుడు ఏకే హరికృష్ణ రెడ్డి హాజరుకానున్నారు. వారి సమక్షంలో జరగనున్న తుది పోటీలు భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఫైనల్ పోటీలను తిలకించేందుకు పట్టణ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు కోరారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతోపాటు భజన సంప్రదాయాన్ని ప్రోత్సహిస్తున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మహేందర్, శ్రీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బెజుగం సతీష్, అరుణ్, జగదీష్, మహేష్ పాటిల్, మహేష్, భజన పోటీల నిర్వాహకులు శివకుమార్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘోర బస్సు ప్రమాదం..

## లోయలో పడిన వాహనం, 8 మంది మృతి!

ఢిల్లీ,అక్టోబరు 17 (న్యూస్ పల్స్)ఢిల్లీ–ముంబయి ఎక్స్‌ప్రెస్‌వేపై ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 17 మంది గాయపడ్డారు. రాజస్థాన్‌లోని కోటా సమీపంలో శనివారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది.పోలీసుల సమాచారం ప్రకారం.. బస్సులో 27 మంది ప్రయాణిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నుంచి రాజస్థాన్‌లోని ఖాటూ శ్యామ్ ఆలయానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం.. డ్రైవర్ నిద్ర మత్తు వల్లే బస్సు అదుపు తప్పింది. రక్షణ కంచెను ఢీకొట్టి లోయలో పడిపోయింది.ఈ ప్రమాదంలో మరణించిన ఎనిమిది మందిలో ఐదుగురు మహిళలు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు.ప్రమాదంలో గాయపడిన 17 మందిని కోటాలోని ఎంబీఎస్ ఆసుపత్రి, న్యూ మెడికల్ కాలేజీ ఆసుపత్రులకు తరలించారు. క్షతగాత్రులకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఎవరి పరిస్థితీ విషమంగా లేదని అధికారులు తెలిపారు. ప్రమాద సమాచారం ఉదయం 8 గంటల సమయంలో అందినట్లు వెల్లడించారు.కోటా జిల్లా కలెక్టర్ పీయూష్ సమారియా, ఐజీ హరేంద్ర మహావర్ ఎంబీఎస్ ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అందుబాటులో ఉన్న నాలుగు అంబులెన్సులనూ ప్రమాద స్థలానికి పంపించారు. క్షతగాత్రులను వీలైనంత త్వరగా ఆసుపత్రులకు తరలించేందుకు చర్యలు చేపట్టారు.

## ఆళ్లగడ్డలో భారీగా పోలీసు బలగాల మొహరింపు

ఆళ్లగడ్డ పట్టణంలోని మున్సిపల్ నామినేషన్ల పర్వంలో భాగంగా నంద్యాల జిల్లా ఏ ఎస్ పి ఖాదర్ భాషా ఆధ్వర్యంలో భారీగా మొహరించిన పోలీస్ బలగాలు. ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీస్ పరిధిలోని పోలీసులు, ం ఖీ,స్పెషల్ పార్టీ, డ్రోన్ కెమెరా నిగా పర్యవేక్షణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

# కొండాయి గ్రామంలో కాంగ్రెస్ కమిటీల ఏకగ్రీవ ఎన్నిక

## గ్రామ సమస్యలపై ఆరా తీసిన కాంగ్రెస్ నాయకులు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 17 ఏటూరునాగారం**పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాలు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు ఏటూరునాగారం మండలంలోని కొండాయి గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గ్రామాన్ని సందర్శించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు, చిన్న ప్రధాన కార్యదర్శి గుండ్ల దేవేందర్ ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయకుమార్, జిల్లా నాయకులు వావిలాల చిన్న ఎల్లయ్య, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు హాజరయ్యారు.

ఈ సందర్భంగా నాయకులు గ్రామంలోని ప్రజల సమస్యలను తెలుసుకొని, గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలపై స్థానికులతో చర్చించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు, గ్రామస్థులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే లక్ష్యంతో గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

గ్రామస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరవేయడంలో చురుకైన పాత్ర పోషించాలని నాయకులు సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సరికొప్పుల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్లు దోంగిరి మధుబాబు, చేల వినయ్, ఉపాధ్యక్షులు తూర్పాటి కుమారస్వామి, మండల అధికార ప్రతినిధి గంపల శివకుమార్, ప్రచార కార్యదర్శి వావిలాల సాంబశివరావు, ఉమ్మనేని రమేష్, కుక్కల రాములు తదితరులు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి సీఎం సహాయ నిధి అండ

## 14 మంది లబ్ధిదారులకు రూ.4.93 లక్షల చెక్కుల పంపిణీ




**జహీరాబాద్, అక్టోబర్ 17 ప్రజాబలం ప్రతినిధి:**అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య చికిత్స పొందుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు అన్నారు. నియోజకవర్గానికి చెందిన 14 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.4,93,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మాణిక్ రావు, కోహీర్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పేదలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సహాయ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ సహాయంతో వైద్య చికిత్స పొందేందుకు అవకాశం కల్పించినందుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# తహసీల్దార్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు

## పూల పండుగలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళా ఉద్యోగులు





**జహీరాబాద్, అక్టోబర్ 17 ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం బతుకమ్మ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో సందడి చేశారు. ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలకు చెందిన మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ వేడుకలను ఉల్లాసంగా జరుపుకున్నారు. పూలతో అలంకరించిన బతుకమ్మలు, మహిళల కోలాటాలు, సంప్రదాయ గీతాలతో కార్యాలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆర్డీవో దేవుజ, తహసీల్దార్ దశరథ్ బతుకమ్మ ఆటలో పాల్గొని మహిళా ఉద్యోగులను ఉత్సాహపరిచారు. తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ రాష్ట్ర సంస్కృతి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఈ వేడుకలు చాటిచెప్పాయి. ఉద్యోగ విధులతో నిత్యం బిజీగా ఉండే మహిళా సిబ్బంది ఒకచోట చేరి సంప్రదాయ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల సిబ్బంది, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా డాక్టర్ కె. రఘు నామినేషన్ దాఖలు

ఎమ్మిగనూరు పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా డాక్టర్ కె. రఘు నామినేషన్ దాఖలు చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి సభ్యులు బనవాసి బసి రెడ్డి అధ్యక్షతన నామినేషన్ ప్రక్రియ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కె. రఘు మాట్లాడుతూ, తనకు ఈ అవకాశం కల్పించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి, మాజీ ఎమ్మెల్యే కే. చెన్నకేశవ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మిగనూరు పట్టణ ప్రజలకు రెండోసారి సేవ చేసే అవకాశం కల్పించినందుకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆయన పేర్కొన్నారు. పట్టణ ప్రజల ఆశీర్వాదాలు తనపై ఉండాలని ఆకాంక్షించారు.

# వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సమన్వయంతో చర్యలు చేపట్టాలి.

**వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి.**

**తక్కువ నీరు అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలి.**

**ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి డా. టీ.కే. శ్రీదేవి.**




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 17 కలెక్టరేట్**శనివారం, హైదరాబాద్ నుంచి లిఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి డా. టీ.కే. శ్రీదేవి ఉమ్మడి వరంగల్ జిల్లా (వరంగల్, హనుమకొండ, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు) కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయం, సాగునీరు, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా, పశుసంవర్ధక రంగం, తదితర అంశాలపై సమీక్షించారు.



ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి లిజిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు.

ఈ నేపథ్యంలో లిప్రత్యేక అధికారి, కార్యదర్శి డా. టీ.కే. శ్రీదేవి మాట్లాడుతూ.. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాల్లో నెలకొన్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించేందుకు సమష్టి కృషి చేయాలని, అవసరమైన అంశాలను రాష్ట్ర స్థాయి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు.

విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు కూల్ రూఫ్స్‌ను ప్రోత్సహించాలి

పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. భవనాల పైకప్పులపై కూల్ రూఫ్స్ ఏర్పాటు చేయడం ద్వారా ఉష్ణోగ్రతలను తగ్గించడంతో పాటు విద్యుత్ వినియోగాన్ని కూడా గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.

సింగపూర్‌లో కూల్ రూఫ్స్ వినియోగం ద్వారా ఉష్ణోగ్రతలను గరిష్టంగా 3 డిగ్రీల వరకు తగ్గించగలిగినట్లు వివరించారు. 2019లోనే మున్సిపల్ చట్టంలో భాగంగా అన్ని భవనాలకు కూల్ రూఫ్స్ ఏర్పాటు చేసేలా విధానం తీసుకురావాలని నిర్ణయించినప్పటికీ, దాని అమలు ఆశించిన స్థాయిలో జరగలేదని పేర్కొన్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలోని పట్టణాలతో పాటు ప్రధాన గ్రామ పంచాయతీల్లో కూడా ఈ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలని సూచించారు.

వ్యవసాయ రంగంలో తక్కువ నీరు అవసరమయ్యే పంటలను ప్రోత్సహించడం ద్వారా కూడా విద్యుత్ వినియోగాన్ని తగ్గించవచ్చని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు వివరిస్తూ.. జిల్లాలో మొత్తం 10 మండలాలు ఉన్నాయని, సాధారణ వర్షపాతంతో పోలిస్తే జిల్లాలో సుమారు 12 శాతం లోటు నమోదైందని తెలిపారు. ప్రధాన పంటలైన పత్తి, వరి, మొక్కజొన్న మోస్తరు నుంచి మంచి స్థితిలో ఉన్నాయని వివరించారు. భూగర్భజలాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

జిల్లాలో విద్యుత్ డిమాండ్ 103 మెగావాట్ల నుంచి 243 మెగావాట్లకు పెరిగిందని కలెక్టర్ వివరించారు. నీటి వినియోగాన్ని తగ్గించే చర్యల్లో భాగంగా సుమారు 26 వేల ఎకరాల్లో వరికి బదులుగా పెసరతో పాటు ఇతర పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించినట్లు తెలిపారు.

గ్రామపంచాయతీ, మండల, జిల్లా స్థాయిల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. పంటల సంరక్షణకు వ్యవసాయ శాఖ సూచనలను అమలు చేస్తున్నట్లు వివరించారు. మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ స్థాయిల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నీరు, విద్యుత్ పొదుపుపై మరింత దృష్టి సారిస్తామని అన్నారు.

జిల్లాలో ప్రస్తుతం తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేవని, పశుగ్రాసం తగినంత అందుబాటులో ఉందని కలెక్టర్ వివరించారు. సంబంధిత శాఖల సమన్వయంతో పరిస్థితులను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

వరికి ప్రత్యామ్నాయంగా పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను ప్రత్యేక అధికారి అభినందించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్‌కుమార్, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి అప్పలనాయుడు, విద్యుత్ శాఖ ఎస్ సి భిక్షపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన... సత్యం శ్రీరంగం.



**కూకట్‌పల్లి (ప్రజాబలం) అక్టోబర్ 17:** దేవీ శరన్నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి గ్రామంలో కొలువైన రామాలయం, కేపీహెచ్బీ 9వ ఫేజ్ లలో ఏర్పాటు చేసిన పలు మండపాలని సందర్శించి దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రుల వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయి అని అన్నారు. నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ అమ్మవారిని రోజుకొకరూపంలో అలంకరిస్తూ కొలుస్తారని. మన తెలంగాణ ప్రాంతంలో దసరా పండగ పెద్ద సంబురంగా జరుపుకుంటారన్నారు. నియోజకవర్గం ప్రజల క్షేమం కోరుతూ అమ్మవారిని ప్రార్థించానన్నారు. అందరికి ముందుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ల అధ్యక్షులు కావేటి నాగార్జున, రాజేష్ శంకర్ గౌడ్, అరవింద్ రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్ష్యులు కృష్ణ రాజ్ పుత్, కొండల్ రెడ్డి, మల్లి యాదవ్, చైతన్య యాదవ్, అంజి రెడ్డి, పవన్, భార్గవ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాలరాత్రి దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం





**వేములవాడ ప్రజాబలం దినపత్రిక (అక్టోబర్ -16)** వేములవాడ పట్టణంలో 11 (లెవెన్) టైగర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతోకొనసాగుతున్నాయి. శనివారం నవరాత్రుల ఏడవ రోజు సందర్భంగా అమ్మవారు శ్రీ కాలరాత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గాజుల పూజ, కుంకుమార్చన, పుష్పార్చనతో పాటు మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని సరస్వతీ పూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు

## ప్రమాద ప్రాంతాల గుర్తింపు,భద్రతా చర్యల అమలుపై అదనపు కలెక్టర్ సమీక్ష

**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, అక్టోబర్ 17:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో పనిచేయాలని, రోడ్డు భద్రతా చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.



శనివారం మేడ్చల్‌లోని ఇంటిగ్రేటెడ్ జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, వేగ నియంత్రణ, పాదచారుల భద్రత, రోడ్డు మార్కింగ్‌లు, వీధి దీపాల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై చర్చించారు.

గుర్తించిన రోడ్డు భద్రతా సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలు తక్షణ చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో నిబంధనలను కఠినంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.

సమావేశంలో జిల్లా రోడ్లు, భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజినీరు, కమిటీ సభ్య కార్యదర్శి పి.జలందర్, పోలీసు, రవాణా, పంచాయతీరాజ్, మున్సిపల్, జాతీయ రహదారుల శాఖల అధికారులు, కమిటీ గౌరవేతర సభ్యుడు జైపాల్ రెడ్డి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు






**మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, అక్టోబర్ 17, 2026:**ప్రకృతి ఆరాధన, సామాజిక ఐక్యత ను ప్రేరేపించె బతుకమ్మ సంబరాలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్లో ఎంతో ఘనంగా నిర్వహించారు

శనివారం కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ శాఖ,జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, జిల్లా పౌర సర్ఫరాల శాఖ, భూగర్బ జల శాఖ, కీసర రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం వారు బతుకమ్మ సంబురాలు నిర్వహించడం జరిగినది. ఈ సంబరాలలో డిఆర్ఓ మాలతి లాఫెసర్ చంద్రావతి డిఎం అండ్ హెచ్ వో ఆనంద్ మహిళా అధికారులు, సిబ్బంది తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# టఫ్ సీట్లలో టీడీపీ

రాజమండ్రి,,అక్టోబరు 17 ఏపీలో స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు కుదిరింది. తొలి విడతలో మొత్తం 17 కార్పోరేషన్లకు జరిగే ఎన్నికల్లో మేయర్ పదవుల విషయంలో సాఫీగా సర్దుబాటు జరిగింది. ఈ మేరకు కూటమి నుంచి కీలక ప్రకటన వెలువడింది. దీని ప్రకారం చూస్తే మొత్తం 17 కార్పోరేషన్లలో జనసేనకు నాలుగు కార్పొరేషన్లు, బీజేపీకి రెండు కార్పొరేషన్లు కేటాయించారు. అంటే మూడవ వంతు అన్న మాట. మిగిలిన రెండు వంతుల సీట్లలో టీడీపీ పోటీ చేయనుంది. మేయర్ అంటే ప్రత్యక్ష పద్ధతిలో గెలవాలి. ఈసారి ఆ నిబంధనతోనే ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మిత్రులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా టీడీపీ పెద్దన్న తరహాలో నిర్ణయం తీసుకుని సీట్ల సర్దుబాటు చేసిందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. పొత్తులో భాగంగా బీజేపీకి రాజమండ్రి, అనంతపురం కార్పొరేషన్ దక్కాయి. ఈ రెండు చోట్లా కూటమికి క్యాట్ వాక్ గానే రాజకీయ పరిస్థితి ఉందని అంటున్నారు. అలాగే జనసేనకు శ్రీకాకుళం, కాకినాడ, ఏలూరు, విజయవాడ కార్పొరేషన్లు కేటాయింపు చేశారు. వీటిని అన్నింటినీ జనసేన సెంట్ పర్సెంట్ స్ట్రైక్ రేటు తో గెలిచే విధంగా ఇక్కడ ఆ పార్టీ బలంతో పాటు నూరు కూటమి బలం కూడా జమ కానుంది అని అంటున్నారు. ఇక మిగిలిన 11 సీట్లలో టీడీపీ పడనుంది. అలా విశాఖపట్నం, విజయనగరం, మచిలీపట్నం, మంగళగిరి-తాడేపల్లి, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కడప, కర్నూల్, తిరుపతి, చిత్తూరు ఉన్నాయి. ఇందులో ఎక్కువగా దక్షిణ కోస్తా జిల్లాలతో పాటు రాయలసీమలో వైసీపీకి హార్డ్ కోర్ రీజియన్ లో ఎక్కువగా టీడీపీ సీట్లు తీసుకుంది. వైసీపీ బలంగా ఉన్న చోట నేరుగా టీడీపీ బరిలోకి దిగి చాలెంజ్ చేస్తోంది అని విశ్లేషిస్తున్నారు. అలాగే టీడీపీ ఈ సీట్ల విషయంలో ఆచీ తూచీ ఎంపిక చేసిన విధానం ఈ విధంగా కనిపిస్తోంది అని అంటున్నారు. ఇక 17లో పదకొండు సీట్లలో టీడీపీ పోటీ చేయడం ద్వారా కూటమిలో పెద్దన్న పాత్ర పోషిస్తోంది అని అంటున్నారు.

# తంగేడు పూల సాక్షిగా.. తరతరాల సంస్కృతి

## ప్రకృతి ఆరాధనకు, మహిళల ఆత్మీయతకు ప్రతీక బతుకమ్మ

## జిల్లా ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 17 కలెక్టరేట్**తంగేడు పూల పసిడి కాంతులు.. గునుగు పూల రంగుల సోయగాలు.. తీరొక్క పూలను పొందికగా పేర్చే చేతులు.. బతుకమ్మ చుట్టూ లయబద్ధంగా కదిలే అడుగులు.. పల్లె జీవనాన్ని పలకరించే పాటలు.. ఇవన్నీ కలగలిసిన పూల సంబరం బతుకమ్మ. ప్రకృతిని ప్రేమిస్తూ, పూలలో దైవాన్ని దర్శిస్తూ, బంధాలను పెనవేసుకునే ఈ పండుగ తెలంగాణ జీవన సౌందర్యానికి అద్దం పడుతుందని జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు పేర్కొన్నారు.

పూలనే దైవస్వరూపంగా పేర్చి ఆరాధించే విశిష్ట సంప్రదాయం బతుకమ్మ సొంతమని కలెక్టర్ తెలిపారు. అనేక సంస్కృతులు, ఆచారాలు, సంప్రదాయాలకు నిలయమైన తెలంగాణలో ఈ పూల పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. నేలతో, నీటితో, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసే బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక గుర్తింపుగా నిలుస్తోందని వివరించారు.

తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి పూలను రంగుల వరుసలుగా పేర్చడంలో మహిళల కళాత్మకత ఉట్టిపడుతుందన్నారు. ఒక్కో పువ్వును జాగ్రత్తగా అమర్చుతూ బతుకమ్మకు అందమైన రూపమిచ్చే తీరు వారి ఓర్పుకు, అభిరుచికి, సృజనాత్మకతకు నిదర్శనమని పేర్కొన్నారు. పూల సేకరణ నుంచి బతుకమ్మను సిద్ధం చేసే వరకు ఇంటిల్లిపాదీ కలిసి పాల్గొనడం కుటుంబ బంధాలను మరింత బలపరుస్తుందన్నారు.

బతుకమ్మ పాటల్లో తెలంగాణ పలుకుబడి, పల్లె జీవితం, కుటుంబ అనుబంధాలు, తరతరాల అనుభవాలు వినిపిస్తాయని కలెక్టర్ తెలిపారు. మహిళలంతా వలయంగా చేరి, చప్పట్లు చరుస్తూ, గొంతు కలిపి పాడే పాటలు మన మౌఖిక సాహిత్య సంపదకు నిదర్శనమన్నారు. అమ్మమ్మలు, నానమ్మలు పాడిన పాటలను చిన్నారులకు నేర్పించడం ద్వారా భాషా సొగసును, సంప్రదాయాల గొప్పతనాన్ని భావితరాలకు అందించవచ్చని పేర్కొన్నారు.

పుట్టింటికి చేరిన ఆడబిడ్డలతో ఇళ్లలో సందడి నెలకొంటుందని, ఇరుగుపొరుగు మహిళల ఆత్మీయ కలయికతో వాడవాడలా పండుగ వాతావరణం వెల్లివిరుస్తుందని అన్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు కలిసి బతుకమ్మ ఆడటం సామూహిక ఆనందానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. పలకరింపుల్లో ఆప్యాయత, పాటల్లో అనుబంధం, ఆటల్లో ఉత్సాహం ఈ వేడుకకు మరింత వన్నె తెస్తాయని తెలిపారు.

బతుకమ్మను పేర్చే పెద్దల పక్కన కూర్చున్న చిన్నారులు పూల పేర్లను తెలుసుకుంటారని, పాటలు వింటూ స్థానిక సంప్రదాయాలను నేర్చుకుంటారని కలెక్టర్ పేర్కొన్నారు. ఇలా ప్రతి ఇంటా జరిగే పండుగ ఏర్పాట్లే పిల్లలకు సంస్కృతిని పరిచయం చేసే చక్కని సందర్భాలన్నారు. సంప్రదాయాలను ఆచరించడంతోపాటు వాటి వెనుక ఉన్న భావాన్ని వివరించినప్పుడే తరతరాలకు వాటిని అందించగలుగుతామని తెలిపారు.

ప్రకృతి ఒడిలో లభించే పూలతో జరుపుకునే బతుకమ్మ పర్యావరణం పట్ల బాధ్యతను గుర్తుచేస్తుందని పేర్కొన్నారు. సహజ పూలతో బతుకమ్మలను పేర్చడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, చెరువులు, జలవనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పూలను ప్రేమించే సంస్కృతితోపాటు వాటిని అందించే ప్రకృతిని పరిరక్షించే చైతన్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

పండుగ ఆనందం ప్రతి ఇంటికీ చేరాలని, పరస్పర గౌరవం, ఐక్యతతో ప్రజలంతా వేడుకలు జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. బతుకమ్మ నిమజ్జన సమయంలో నీటి వనరుల వద్ద జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మహిళలు, చిన్నారులు సంతోషంగా సంబరాల్లో పాల్గొనేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

బతుకమ్మ పూల పరిమళాలు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, విజయదశమి అందరి జీవితాల్లో విజయాలను తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు ఆకాంక్షించారు. బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ములుగు జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, ఉద్యోగులకు, మీడియా ప్రతినిధులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యుత్ కోతలతో రైతుల పంటలకు ముప్పు

## కాళేశ్వరం నీళ్లున్నా.. రైతుల పంటలకు తడేది ?

## సబ్‌స్టేషన్ వద్ద బీఆర్ఎస్ నిరసన.. కాంగ్రెస్ సర్కారుపై చల్మెడ ధ్వజం

**వేములవాడ ప్రజాబలం ప్రతినిధి (అక్టోబర్-16)** కాళేశ్వరం జలాలు అందుబాటులో ఉన్నా సాగునీరు అందక, విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. వేములవాడ--చెక్కపల్లి రహదారిలోని సబ్‌స్టేషన్ వద్ద బీఆర్ఎస్ నాయకులతో కలిసి నిరసన తెలిపారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుద్రంగి, కోనరావుపేట తదితర మండలాల్లో పంటలు చేతికొచ్చే దశలో విద్యుత్ కోతల కారణంగా రైతులు పొలాలకు నీరు అందించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఉదయం వేళల్లోనైనా కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, పంటలు చేతికొచ్చే వరకు రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని సమర్థంగా వినియోగించి చెరువులు, కుంటలు నింపడంలో ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో వ్యవహరించలేదని విమర్శించారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు నిల్వలు, విద్యుత్ ఉత్పత్తి, సరఫరాపై ముందుగానే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులపై చర్యలకే పరిమితం కాకుండా విద్యుత్ వ్యవస్థలోని లోపాలను సరిదిద్దాలని సూచించారు.

ఎమ్మెల్యే ఎందుకు స్పందించడం లేదు?

ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సొంత గ్రామమైన రుద్రంగిలోనే రైతులు విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా ఆయన ఎందుకు స్పందించడం లేదని చల్మెడ ప్రశ్నించారు. రైతులకు బోనస్‌లు ప్రకటించడం కంటే ముందుగా పంటలను కాపాడేందుకు సాగునీరు, నిరంతర విద్యుత్ అందించడం ప్రభుత్వ బాధ్యతని స్పష్టం చేశారు. విద్యుత్ కోతలతో పంటలు దెబ్బతింటే రైతులతో పాటు సామాన్య ప్రజలు కూడా నష్టపోతారని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతుల విద్యుత్ కష్టాలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## నరసరావుపేటలో విషాదం..

## పురుగుల మందు తాగి పాల వ్యాపారి మృతి

నరసరావుపేట: భార్యతో గొడవ కారణంగా మనస్తాపానికి గురైన వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. రొంపిచర్ల మండలం సుబ్బయ్యపాలేనికి చెందిన శ్రీనివాసరావు (45), కృష్ణకుమారి పాల వ్యాపారం చేసుకుంటారు. వ్యాపారం నిమిత్తం రెండేళ్ల క్రితం నరసరావుపేట పట్టణంలోని బాపనయ్యనగర్‌కు వచ్చారు. మద్యానికి బానిసైన శ్రీనివాసరావు తరచూ భార్యతో గొడవ పడుతుండేవాడు. గురువారం ఇద్దరి మధ్య వివాదం తలెత్తింది.దీంతో మనస్తాపానికి గురైన భర్త మద్యంలో పురుగుల మందు కలుపుకొని తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతుడికి ఇద్దరు కుమార్తెలున్నారు. వారిద్దరికీ వివాహాలు జరిగాయి. ఘటనపై మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com